# ప్రజావాణి ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, సూర్య బ్యూరో జులై 15:** ప్రజావాణి ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యం ఇచ్చి వెను వెంటనే దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. ఎంతో దూరం నుంచి సమస్యలు పరిష్కారం అవుతాయని భావిస్తూ వస్తున్న బాధితులకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశం మదిరంలో జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను ప్రజల నుంచి స్వీకరించారు.

2లో

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
మంగళవారం 16, జులై 2024









# రెక్కలు జులిపిస్తున్న దోమలు



- అత్యధికంగా మనుషుల ప్రాణాలను హరిస్తున్న జీవి
- దోమల నివారణకు అధికారుల చర్యలు నామమాత్రం
- పొంచి ఉన్న విష జ్వరాల ప్రమాదం
- దోమల ఆవాసాలుగా బడులు, బస్టాండ్, పశువైద్యశాలలు.
- మండలంలో కొట్టొస్తున్నట్టు కనిపిస్తున్న పారిశుద్ధ్య లోపం

వివరాలు 2లో..

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** ప్రపంచంలో అత్యధికంగా మనిషిని చంపుతున్న ఒకే ఒక్క జీవి "దోమ". దోమే కదా అని అశ్రద్ధ చేస్తే అది మన ప్రాణం తీస్తుంది. అనేక రకాల ప్రాణంతక వ్యాధులకు కారణమై మనుషుల ప్రాణాలను తీస్తుంది చిన్న కీటకం "దోమ". వర్షాకాల సీజన్ లో దోమలు రెక్కలు జూళిపిస్తూ కాటు వేసేందుకు కాచుకొని సిద్ధంగా ఉంటాయి. ప్రాణంతక వ్యాధులను మనిషికి సంక్రమింపచేసే దోమలు.. అనాఫిలిస్ ఆడ దోమ ద్వారా మలేరియా, ఈడెస్ ఆడ దోమ ద్వారా డెంగ్యూ, క్యూలెక్స్ (గూని దోమ)ద్వారా ఫైలేరియా (బోధకాలు), ఎడీస్ దోమద్వారా చికెన్ గున్యా, లిస్మానియా దోమ ద్వారా కాలాజ్వరం, పలు రకాల దోమల కాటుకు గురై లింఫాటిక్ ఫైలేరియాసిస్, ఇతర పలు రకాల విష జ్వరాలను దోమలు ద్వారా మనుషులకు సంక్రమిస్తాయి.

## విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది రానీయం



- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- నగరంలో కేంద్రీయ విద్యాలయం, అంబేద్కర్ కళాశాల, గిరిజన హాస్టల్ తనిఖీ
- సమస్యలు పరిష్కరిస్తామని హామీ..

2లో

# అంగన్వాడీ కేంద్రంలో వర్షపు నీరు

- కానరాని కార్యదర్శి
- అంగన్వాడీ అధికారులు ఎక్కడ...?
- మురుగునీరుతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు



**కల్లూరు, సూర్య మేజర్ న్యూస్(జులై15):** గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల ఇళ్లలోకి, అంగన్వాడీ కేంద్రంలోకి నీరు చేరడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్న అటువైపు అధికారులు కన్నెత్తి చూసిన పాపాన పోలేదు.ఎస్సి కాలనిపై ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు. మండల పరిధిలో పోచారం ఎస్సి కాలనీలో అంగన్వాడి కేంద్రం నీటి మునిగింది. గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షపు నీరు వలన అంగన్వాడి భవనం దిగ్బంధనం కావడంతో పాఠశాల నిర్వహణ కష్టతరంగా మారింది.

2లో...

# రెక్కలు విదిలిస్తున్న దోమలు




మొదటి పేజీ తరువాయి

సరైనసమయంలో సరైన వైద్యం అందకపోతే ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడుతుంది. ప్రస్తుత వర్షాకాల సీజన్లో దోమలు మురుగునీటిలో ఆవాసాలు ఏర్పరచుకొని వాటి జాతిని ఉత్పత్తి చేసి మానవునిపై దాడి చేసి మనిషి రక్తాన్ని పీల్చడమే కాకుండా ప్రాణాలు పోయేందుకు కారణమవుతున్నాయి.

***మురికి కుపాలుగా పబ్లిక్ ప్రదేశాలు ..***




పెనుబల్లి మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. లోతట్టు ప్రాంతాలు వర్షపు నీరు చేరి నిల్వ ఉంటున్నాయి. వైద్య శాఖ అధికారులు దోమల నివారణ పై ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహనలు కల్పిస్తున్నారు. డ్రైడే ఫ్రైడే కార్యక్రమంతో వివిధ గ్రామాల్లో ఇళ్ల పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండే ప్రదేశాలు పరికరాలను తుతూ మంత్రంగా శుభ్రం చేసి డ్రైనేజీలలో బ్లీచింగ్ చల్లి మమా అనిపిస్తున్నారు.

***పబ్లిక్ ప్రదేశాల పరిస్థితి ఏమిటి?***



రెవెన్యూ, వైద్య శాఖల సిబ్బంది అప్పుడప్పుడు గ్రామాల్లోని వీధుల్లోని మురికి నీరు నిలవ, ఇళ్ల పరిసర ప్రాంతాలలో శుభ్రం చేస్తున్నారు. అక్కడక్కడ బ్లీచింగ్ చల్లుతున్నారు. ఇంతవరకు బాగానే ఉంది. కానీ పబ్లిక్ ప్రదేశాల మాట ఏమిటి? మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, జన కూడలి ప్రదేశాలలోని నిల్వ నీటి పరిస్థితి ఏమిటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. మండల కేంద్రంలోని విఎం బంజర బస్టాండ్ లో నిత్యం వేలాదిమంది ప్రయాణిస్తున్న ప్రయాణికులు బస్సుల కోసం వేచి ఉంటారు. బస్టాండ్ ఆవరణంలో చిన్నపాటి వర్షానికి వర్షపు నీరు చేరి అత్యంత దయనీయంగా మారింది. వారాలకొద్ది మురికి నీరు నిల్వ ఉంటున్నాయి. బస్టాండ్ ఆవరణలోనే డంప్ యార్డ్ తయారై ఉంది. అక్కడ దోమలు చేరవా.. ప్రయాణికులను కుట్టావా... నివారణ చర్యలు చేపట్టారా...అని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు.

***ప్రభుత్వ పాఠశాలలో, అంగన్వాడీ కేంద్రంలో..***

అంగన్వాడి కేంద్రాలలో పసిపిల్లలు, ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు చదివే బాల బాలికలు ఇళ్లలో కంటే బడిలోనే ఎక్కువ సమయం గడుపుతారు. అలాగే ఆటలాడే సమయంలో కేరింతలతో పిల్లలు నీళ్లలో ఆటలాడుకుంటారు. అలాంటి తరుణంలో పాఠశాల ఆవరణంలో వర్షపు నీరు నిల్వ ఉండి చిత్తడిగా మారడంతో పాటు దోమలకు ఆవాసంగా మారి పిల్లలు దోమ కాటుకు గురవుతారు. విఎం జడ్పీహెచ్ స్కూల్ ఆవరణం, బీసీ కాలనీ అంగనవాడి కేంద్రంలో చిన్నపాటి చెరువును తలపిస్తుంది. వర్షం తగ్గిన వారం రోజులు వర్షపు నీరు నిల్వ ఉంటాయి. అక్కడ దోమలు చేరవా.... పిల్లలకు దోమలు కుట్టవా.. నివారణ చర్యలు చేపట్టారా.. అంటున్నారు విద్యార్థుల తల్లిదండ్రులు.

***ప్రభుత్వ పశు వైద్యశాలలో...***

మండల కేంద్రంలో ఉన్న పశువైద్యశాల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. మురికి కూపానికి అడ్రస్ గా తయారయ్యింది. ఎప్పుడు చూసినా పశు వైద్యశాల చుట్టూతా బురద మురికి నీరు. పాడి రైతులు పసు వైద్యం కోసం ఆసుపత్రికి వెళదామంటే గేటు వద్ద నుండే బయటికి వచ్చే పరిస్థితి గా ఉంది. అక్కడ దోమలు చేరవా... చుట్టుపక్క నివాసస్థులని దోమలు కాటు వేయవా... అని ప్రశ్నిస్తున్నారు స్థానికులు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక ప్రదేశాల్లో ఇదే పరిస్థితి. రెవెన్యూ సిబ్బంది, ఆరోగ్య శాఖ దోమల పట్ల అవగాహన నివారణ చర్యలు అక్కడక్కడ తూతూ మంత్రంగా చేపట్టి ఒక ఫోటో తీసుకొని పని అయిపోయిందని అనిపిస్తున్న విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామ పంచాయతీ సర్పంచుల పదవీకాలం ముగియడంతో గ్రామాల్లోని పారిశుధ్యం దయనీయంగా మారింది. గతంతో పోలిస్తే ప్రత్యేక అధికారులు నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనపడుతుంది. దోమల నిర్మూలనకు ప్రతిష్ట చర్యలు చేపట్టడంలో అధికారులు వహిస్తున్నారన్న విమర్శలు ప్రజల్లో వ్యక్తం అవుతుంది. దోమలను నిర్మూలించి వాటి బారిన పడకుండా స్వీయ శుభ్రతతో ప్రజలందరూ దోమల నివారణకై అధికారులు సూచనలను పాటించి దోమల నివారణ సామాజిక బాధ్యతగా దోమలపై దండయాత్ర చేయాలని మేధావులు, మానవతావాదులు, వైద్య శాఖ అధికారులు కోరుతున్నారు.

# విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది రానీయం



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో తమ బిడ్డలు ఉన్నత స్థితికి చేరుకోవాలని.. చదివిస్తుంటారని అలాంటి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటామని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఖమ్మంలోని కేంద్రీయ విద్యాలయం, ఎన్ఎస్పీ నగర్లోని అంబేద్కర్ కళాశాల, గిరిజన సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి విద్యార్థులతో ఆత్మీయంగా పలకరించారు. కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. అక్కడి ప్రాంగణంలో మొక్క నాటారు. బోధన, బోధనేతర సిబ్బందితో కలిసి సమావేశమై పలు అంశాలు చర్చించారు. నేటి విద్యార్థులే రేపటి భవిష్యత్తు అని.. బోధనలో రాజీ పడకుండా తీర్చిదిద్దాలని సూచించారు. గిరిజన సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా.. ఇబ్బంది రానీయకుండా.. పరిష్కరిస్తామని అభయమిచ్చారు. చక్కగా చదువుకోవాలని.. రేపటి ఉద్యోగులుగా నిలవాలని ఆకాంక్షించారు. నీటి, భవన సదుపాయ లోటుపాట్లు లేకుండా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ జిల్లా నాయకులు తుమ్మల యుగెందర్, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు కొప్పుల చంద్రశేఖర రావు, కూర్మా రావు, తిప్పి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఏనుగు మహేష్, కాకి శ్రీను, నగేష్, ఆయా సంస్థల బోధనా, బోధనేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రంలో వర్షపు నీరు

మొదటి పేజీ తరువాయి



ప్రతిరోజు అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలకు బాలింతలకు చిన్నారులుకి అందించే పౌష్టికాహారం నిర్వహణ కష్టతరంగా మారిందని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో వర్షం నీరు వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్న కార్యదర్శి తన నిర్వహణలో ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో అర్థం అవుతుంది. ఐదు రోజులుగా అంగన్వాడి భవనం జలదిగ్బంధనం కావడంతో పాఠశాల నిర్వహణ ఏ విధంగా జరుగుతుందన్న ఆలోచన అధికారులు లేకపోవడం ఎంతవరకు సమంజసం అని గ్రామస్తులు ప్రశ్నించారు.డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడంతో వర్షం నీరు ఇండ్లలో ప్రవేశించి బురద మయంగా మారడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇంత జరుగుతున్న మా కాలనినీ పట్టించుకున్న పరిస్థితి లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పారిశుద్యంతో కాలనీలలో మురుగు నీరు నిల్వ వలన దోమల కాటుతో ప్రజలు అనారోగ్యానికి గురవుతారని ఆందోళన చెందుతున్నారు. గ్రామములో చిన్న పిల్లలు ఉన్నారని, దోమ కాటు వలన రోగాలు పాలు అవుతున్నామని తెలిపారు. కనీసం కాలువలు శుభ్రం చేయడం, బ్లీచింగ్ చల్లడం వంటి పని చేయడం లేదని వారు అన్నారు. గ్రామ శాఖ అధికారులు గ్రామాల్లో ఉంటూ గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దవలసిన అధికారులు ఇంత నిర్లక్ష్యం గా వ్యవహరిస్తుంటే ఉన్నదికారులు శోధ్యం చూడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పారిశుద్ధం వలన మురుగునీరు ఇళ్లలో చేరడం వల్ల దోమల వ్యాప్తి చెంది మురుగువాసనతో దోమ కాటు వలన రోగాలు బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అనారోగ్యం వలన హాస్పిటల్ ఖర్చులు భరించలేక ఆర్థికంగా అనేకమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి మా కాలనీ పరిశీలించి తగిన చర్యలు చేపట్టి మమ్ములను ఆదుకోవాలని కోరుతున్నారు.



***బురద మయమైన ఇల్లు చర్యలు తీసుకోండి***

***నంద్రు యాకోబు***

వర్షపు నీరు నిల్వ ఉండడంతో గత ఐదు రోజులుగా కూరుస్తున్న వర్షపు నీరు నా ఇంటిలోకి చేరి ఇల్లంతా బురదమయమైందని పండుకోవడానికి స్థలం లేకపోవడంతో పక్కన తల దాచుకునే పరిస్థితి ఉందని అధికారులు చర్యలు తీసుకోవాలని నంద్రు యాకోబు అధికారులు వేడుకొన్నాడు.



***వెంటనే చర్యలు చేపట్టండి.....గొర్రెపాటి వేణు***

వర్షపు నీరు నిల్వ ఉండటం వలన మురుగునీరు చేరి దోమలు వ్యాప్తి చెంది దోమ కాటు వలన ఇబ్బందులకు గురవుతున్నామని, అంగన్వాడి భవనం జలదిగ్బంధమైందని వెంటనే చర్యలు తీసుకొని గ్రామస్తులను వ్యాధులభారీ పడకుండా కాపాడాలని గొర్రెపాటి వేణు అధికారులను కోరారు.

# ప్రజావాణి పిర్యాదులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

మొదటి పేజీ తరువాయి



స్వయంగా ఒక్కొక్కరీ దరఖాస్తులను పరిశీలించి అప్పటికప్పుడే అధికారులకు పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన ప్రతి ఫిర్యాదును అధికా రులు పరిష్కరించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని పెండింగ్ లో పెట్టవద్దని, వార వారం ఫిర్యాదులు పరిష్కరించి. సంబంధిత అధికారులు ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని తెలిపారు. తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామంలో నివసిస్తున్న గోపోజు సురేష్ వికలాంగుల కోటా కుటుంబ పోషన, జీవనోపాధి కొరకు కిరాణం షాపు పెట్టుకోవడం కోసం ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం కోరుతూ కలెక్టర్ కు వినతి సమర్పించారు. అదేవిధంగా గాదెగాని సునీత వికలాంగురాలు ఉపాధికోసం కిరాణ షాపుకు అనుమతికి ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు అందించారు. అట్టి వినతులను ఎస్సీ కార్పోరేషన్ అధికారులకు పంపడం జరిగింది. కొణిజర్ల మండలం గద్దలగూడెం తమ్మినేని సీతారాములు 2022-23 ఉపసర్పంచ్ గా ఉన్న కాలంలో చేసిన పనులకు స్టేట్ డెవలప్మెంట్ ఫండ్ నిధులు ఇప్పించమని సమర్పించిన దరఖాస్తుకు సంబంధిత పంచాయతీరాజ్ అధికారులకు పంపడం జరిగింది. బోనకల్లు మండలం ఆళ్ళపాడు రెవిన్యూ గ్రామ సర్వే నెం. 338, 339 చేబ్రోలు రాజగోపాలం, చేబ్రోలు కృష్ణయ్యలకు వారసత్వంగా సంక్రమించిన భూమిని ప్రభుత్వ రికార్డు లో నమోదు చేసి పట్టాదారు పాసుపుస్తకములు ఇప్పించవలసిందిగా కోరుతూ వినితి సమర్పించారు. అలాగే బోనకల్లు మండలం పెద్దబీరవల్లి రెవెన్యూ రికార్డు లో ఉన్న సర్వే నెం. 90/అ/1 లో ఉన్న 29 కుంటల భూమి తగాదాలను పరిష్కారించాలని సాధం శ్రీనివాసరావు కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఇట్టి వినతులను సంబంధింత రెవెన్యూ అధికారులకు పంపడం జరిగింది. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# స్వామి వారికి వెండి కిరీటాలు సమర్పణ

**సమర్పించిన వేమిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, పద్మావతి**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** శ్రీ సీతారామాంజనేయ స్వామి వారికి ముత్తగూడెం గ్రామానికి చెందిన వేమిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, పద్మావతి దంపతులు వెండి కిరీటాలు సమర్పించారు. పెనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామంలో కొలువైయున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలోని ఉత్సవమూర్తులకు రూ. 1.20 లక్షలు విలువ కలిగిన వెండి కిరీటాలను సమర్పించారు. శ్రీ సీతా రామాంజనేయ స్వామి ఆలయంలో వేద మంత్రోచ్ఛరణలతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి వెండి కిరీటాలను బహుకరించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, పద్మావతి వారి కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీగా తన బాధ్యత సంతృప్తినిచ్చింది – ఎంపీపీ అలేఖ్య

**పదవిలో ఉన్నా లేకున్నా అభివృద్ధికి కృషి చేస్తాం - జడ్పిటిసి చెక్కిలాల**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** పెనుబల్లి మండల అభివృద్ధి కార్యాలయంలో సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో అన్నపూర్ణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎంపీపీ లక్కినేని అలేఖ్య వినీల్ మాట్లాడుతూ ఎంపీపీ పదవి కాలం మరి కొన్ని రోజుల్లో ముగియనుండడంతో తన హయాంలో చివరి సర్వసభ్య సమావేశంగా అభివర్ణించారు. తన పదవీ కాల సమయంలో జరిగిన అభివృద్ధి తనకు సంతృప్తినిచ్చాయని అన్నారు. ఎంపీపీగా తన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి పెనుబల్లి మండల అభివృద్ధిలో తాను కూడా భాగస్వామ్యం అయినందుకు సంతోషంగా ఉందని అన్నారు. జడ్పిటిసి చెక్కుల మోహన్ రావు మాట్లాడుతూ... తమ చివరి సర్వసభ్య సమావేశం అయినప్పటికీ ప్రస్తుత సమయంలో పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలని అన్నారు. పదవిలో ఉన్న లేకున్నా ప్రజలకు దగ్గరగా ఉంటామని ప్రజల పక్షాన పని చేస్తామని మండల అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు అభివృద్ధి, వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గంట ప్రతాప్, వైద్యాధికారి కిరణ్ కుమార్, ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు కనగాల సురేష్ బాబు, ఎంపీటీసీ వంగ ఝాన్సీ , భానోతు భీమ, ఇతర ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లకు తహసీల్దార్ గంట ప్రతాప్ హెచ్చరిక

**అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు**




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** పేదలకు చెందవలసిన రేషన్ బియ్యం కొందరు డీలర్లు, మధ్యవర్తులు రేషన్ మాఫియాతో కుమ్మక్కై రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారని పెనుబల్లి మండలంలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ సందర్భంగా సోమవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో తహసీల్దార్ గంట ప్రతాప్ స్పందించారు. రేషన్ బియ్యం పక్కదారి పట్టడంపై రేషన్ డీలర్ల ప్రమేయం ఉందన్న సామాజిక మధ్యమ లో వస్తున్న వార్తలు తన దృష్టికి వచ్చాయని అన్నారు. అక్రమంగా రేషన్ బియ్యం పక్కదారి పట్టడంపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే విధుల నుండి తొలగిస్తామని హెచ్చరించారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారం రెవెన్యూ అధికారులకు, పోలీసు అధికారులకు తెలియజేయాలని కోరారు. రేషన్ బియ్యం అక్రమ నిల్వలు, తరలింపులపై దృష్టి పెడుతున్నామని అట్టివారిపై కఠిన చర్యలు ఉంటాయని సర్వసభ్య సమావేశంలో హెచ్చరించారు.

# రైతు రుణమాఫీ కి రేషన్ కార్డు నిబంధన తొలగించాలి

**పట్టాదార్ పాస్ పుస్తకం స్థానంలో పహనీలపై రుణాలు తీసుకొనే రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలి**

**2018 డిసెంబర్ 12 గడువు లేకుండా రుణమాఫీ చేయాలి**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** రైతు రుణమాఫీ లో రేషన్ కార్డు నిబంధనలు తొలగించాలి అని గత పదిహేను సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు జారీ చేయలేదని రైతు కుటుంబం గుర్తింపు కి ఆహార భద్రత కార్డు ప్రామాణికంగా తీసుకోవటం సరైంది కాదని వెంటనే నిబంధన తొలగించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. సోమవారం మధిర లో జరిగిన రైతు సంఘం సమావేశం లో రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం విడుదల చేసిన రుణమాఫీ నిబంధనలు వలన అనేక మంది రైతులు రుణమాఫీ కి అర్హత కోల్పోతారని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు మంజూరు చేయలేదని ఈ పది సంవత్సరాలలో వివాహం అయ్యి వేరే కుటుంబాలుగా ఉంటూ వ్యవసాయం చేస్తున్న యువ రైతులకు బ్యాంకుల్లో రుణాలు ఉన్న రద్దు అయ్యే పరిస్థితి లేదని వెంటనే రేషన్ కార్డు నిబంధన తొలగించాలని డిమాండ్ చేశారు. పట్టాదార్ పాస్ పుస్తకం కలిగిన రైతులకు రుణమాఫీ అంటే ధరణి పాసుపుస్తకాలు కంటే ముందు చేతి రాత పహాణినకల, మీ పహణి ద్వారా రుణాలు తీసుకున్న రైతులకు వర్తించకుండా పోయే అవకాశం ఉందని రాష్ట్రంలో అసైన్డ్ భూములు సాగు చేసుకుంటున్నా రైతు కుటుంబాల వారసులకి ధరణి పాస్ పుస్తకాలు మంజూరు కాక పెండింగ్లో ఉన్నాయని అలాంటి రైతులకు కూడా రుణమాఫీ వర్తించే అవకాశం లేదని అన్నారు ,2014 సంవత్సరం నుంచి కేసిఆర్ ప్రభుత్వం రెండు దఫాలుగా అమలు చేసిన రుణమాఫీ కాకుండా రైతులు ఇంకా ఉన్నారు అని ఆ రైతులు బ్యాంకు రుణాలు 2018 డిసెంబర్ 12 గడువు లేకుండా రైతు రుణమాఫీ వర్తింపు చేయాలి అని డిమాండ్ చేశారు ప్రభుత్వం జీవోలో పేర్కొన్న నిబంధనలపై అఖిలపక్ష సమావేశం నిర్వహించి బ్యాంకులో అప్పు ఉన్న రైతులందరూ రుణమాఫీ వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, మధిర మండల అధ్యక్ష కార్యదర్శులు పాపినేని రామ నర్సయ్య, మందా సైదులు జిల్లా కమిటీ నాయకులు ఎస్ కె మీరా,మద్దినేని బసవయ్య, ఓట్ల శంకర్రావు దీవ్వేల వీరయ్య తదితరులు పాల్గొన్నారు

# సిరిపురంలో అమ్మ మాట– అంగన్వాడీ బాట...



**ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సిడిపిఓ శారద శాంతి, మరియు ఏసీడీపీఓ వీరభద్రమ్మ..**

**సెక్టార్ సూపర్వైజర్ జక్కుల నాగ సత్యవతి..**

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** మధిర ప్రాజెక్టు పరిధిలో మధిర సెక్టార్– 2 సిరిపురం అంగన్వాడి సెంటర్లో ప్రభుత్వ ఆదేశాల మేరకు చిన్నారులకు అమ్మ మాట– అంగన్ వాడి బాట అనే కార్యక్రమం ఈనెల 20వ తేదీ వరకు అంగన్వాడి బడి బాట నిర్వహించనున్నారు. సోమవారం సిరిపురంలో జరిగిన అమ్మ మాట – అంగనవాడి బాట ఈ కార్యక్రమం సెక్టార్ సూపర్వైజర్ జక్కుల నాగ సత్యవతి ఆధ్వర్యంలో నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సిడిపిఓ శారద శాంతి పాల్గొని మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలోపు పిల్లలను బడిలో చేర్పించాలని కోరుతూ, ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులను చైతన్యం కల్పించేందుకు కృషి చేయాలి అన్నారు. ప్రభుత్వం ఇందుకోసం కొత్తగా ప్రీ ప్రైమరీ సిలబస్ ను ఏర్పాటు చేసినారు. చిన్నారులను గుర్తించి ప్రీ ప్రైమరీ పాఠశాలలో చేర్పించేందుకు ఈనెల 20వ తేదీ వరకు అమ్మబాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపినారు. తరువాత ఏసిడిపిఓ వీరభద్రమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పౌష్టికాహారంతో పాటు,ఆటపాటలతో బోధించడం జరుగుతుందని,పిల్లల మానసిక శారీరకవృద్ధి పెరుగుతుంది అని, ఒక పూట సంపూర్ణ భోజనం గుడ్డు లభిస్తుందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ మాలతి, రమాదేవి, జాన్ బి, నాగ సత్యవతి, సరిత, అన్నపూర్ణమ్మ మరియు అంగన్వాడీ టీచర్లు మమత,కమలాకర్ పుష్ప, దేవమణి,స్వరూపరాణి, సుశీల, ఆయాలు, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అనేక త్యాగాలతో నిర్మితమైన... భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర

**పి. సోమయ్య సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు**








**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న సిపిఎం జిల్లా స్థాయి శిక్షణ తరగతులులో భాగంగా సోమవారం రెండో రోజు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు పి సోమయ్య భారత కమ్యూనిస్టు (మార్క్సిస్టు) ఉద్యమ చరిత్ర ను బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ మూలాలు బ్రిటిష్ వ్యతిరేక పోరాటంతో ఏర్పడ్డాయని భారత స్వాతంత్ర ఉద్యమంలో కీలకమైన పోరాటాలు నిర్వహించిన 1)గద్దర్ వీరులు 2)భగత్ సింగ్ సహచరులు 3)బెంగాల్ విప్లవకార్లు 4)భగత్ సింగ్ సహచరులు 5)బాంబే మద్రాస్ కాన్పూర్ కార్మిక ఉద్యమ నాయకులు 6)కాంగ్రెస్ అతివాద గ్రూపులో ఖిలాఫత్ ఉద్యమం నుండి దేశభక్తి కలిగిన ముస్లిం గ్రూపులు 7) చిట్టా గ్యాంగ్ యోధులు పోరాటం సమితి ఇలా భారతదేశంలోని నాటి సమకాలిన విప్లవ సంస్థలు నుండి దేశభక్తి కలిగిన సమూహాల నుండి ఐక్యమైన శక్తుల నుండి భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర ప్రారంభమైంది. భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో భారత దేశ కార్మిక ఉద్యమంలో పేద ప్రజల అనిచవేతకు దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాల నుండి ఏర్పడినది భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) . దేశంలో కమ్యూనిస్టు ఉద్యమంలో ఏర్పడిన అతివాద మితవాద దుందుడుకుపోకలను తట్టుకొని కార్మిక వర్గ ఐక్యత కోసం సిపిఎం అనేక పోరాటాలు నిర్వహిస్తూ దేశ ఐక్యతను కాపాడడం కోసం ప్రజల మధ్య కుల మత ప్రాంతీయ భాష విభజనకు వ్యతిరేకంగా పార్టీ ప్రయోజనాల కంటే దేశ ప్రయోజనాలను మిన్నగా ఎంచుకుంటూ సిపిఎం పార్టీ ప్రణాళిక బద్ధమైన నిర్మాణంతో ముందుకు నడుస్తుందని తెలియజేశారు. ఈ శిక్షణ తరగతులకు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. పార్టీ జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు. పార్టీ జిల్లా మండల నాయకత్వం క్లాసుల్లో పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణం , సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కోరారు. సోమవారం తిరుమలాయ పాలెం మండలం జల్లేపల్లి గ్రామంలో విష జ్వరాలతో బాధపడుతున్న వారిని జిల్లా కలెక్టర్ ముజ్జిమిల్ ఖాన్ తొ కలసి మంత్రి పరామర్శించారు. వారికి మనోధైర్యం కల్పించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. గత పది సంవత్సరాలు పాలించిన ప్రభుత్వం కనీస మౌలిక వసతులు కల్పించలేదని విమర్శించారు. ఏ గ్రామానికి వెళ్లిన మౌలిక వసతులపై దరఖాస్తులు వెల్లువెత్తుతున్నా యని, ఇచ్చిన మాట ప్రకారం పేద వారికి ఈ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం వీలైనంత తొందరగా నిధులు మంజూరు చేయిస్తానని, గ్రామాలను తీర్చిదిద్దే బాధ్యత ఈ ప్రభుత్వం కచ్చితంగా చేస్తుందని మంత్రి తెలిపారు. గ్రామంలోని వీధుల్లో మంత్రి అధికారులు తిరిగి పారిశుధ్యాన్ని పరిశీలించారు. వానాకాలం సీజన్ ప్రారంభంలో జ్వరాలతో పాటు ఇతర జబ్బులు వస్తాయని కనీస జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గ్రామంలో జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని మంత్రి తెలిపారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం తో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాల న్నారు . రోగులకు ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. మంత్రి వెంట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మాలతీ, పంచాయతీ రాజ్ ఇ ఇ వెంకటరెడ్డి, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత, తహసీల్దార్ రామకృష్ణ, ఎం.పి.డి.ఓ. కె. శేషాద్రి, ఎంపీపీ బోడ మంగీలాల్ జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ పోట్ల కిరణ్ మాజీ సర్పంచి బానోత్ వెంకన్న అధికారులు, మెడికల్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# విద్యుత్ అంతరాయాన్ని పరిష్కరించండి

### నివారిస్తామన్న ఎస్ఇ సురేందర్



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** పెనుబల్లి మండలంలో ఈ మధ్యకాలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. విద్యుత్ వినియోగదారులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ సమస్యపై పెనుబల్లి కాంగ్రెస్ నాయకులు పొట్లపల్లి వెంకటేశ్వరరావు ఖమ్మంలోని జిల్లా సూపర్ డెండెంట్ సురేందర్ ని తన కార్యాలయంలో కలిసి పెనుబల్లి మండలంలో విద్యుత్ అంతరాయానికి సంబంధించి, విద్యుత్ శాఖలో ఇతర సమస్యలు, విద్యుత్ సరఫరా సమస్యను వివరించారు. విద్యుత్ సరఫరా అంతరాయ సమస్యను పరిష్కరించాలని కోరారు. పెనుబల్లి మండలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా స్థానిక విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. విద్యుత్ శాఖ ఎస్ ఈ సానుకూలంగా స్పందించి విద్యుత్ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని పొట్లపల్లి వెంకటేశ్వరావు తెలియజేశారు.

# కమిషనరేట్‌లో యాంటి నార్కోటిక్ డ్రగ్ కంట్రోల్ సెల్ ఏర్పాటు

### డ్రగ్స్ సరఫరా, వినియోగాన్ని సమూలంగా నిర్మూలించడానికి ప్రత్యేక బృందాలు

### ఎన్‌ఫోర్స్‌మెంట్, డీ అడిక్షన్, ప్రి వెన్షన్ పైనా ప్రధాన దృష్టి

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం, సూర్య బ్యూరో :** డ్రగ్స్ సరఫరా, వినియోగాన్ని సమూలంగా నిర్మూలించడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడంతో పాటు సమాచార వ్యవస్థను మరింత భలోపేతం చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగం నియంత్రణపై ఈ బృందాలు నిరంతరం పనిచేస్తాయని తెలిపారు. ప్రధానంగా ఎన్‌ఫోర్స్‌మెంట్, డీ అడిక్షన్, ప్రి వెన్షన్ పైనా ప్రత్యేక దృష్టి పెట్టిన పోలీస్ శాఖ యాంటి నార్కోటిక్ డ్రగ్ కంట్రోల్ సెల్ ఏర్పాటు చేసి సమాచారం వ్యవస్థను మరింత పటిష్టం చేస్తున్నట్లు తెలిపారు. మాధకద్రవ్యాల క్రయ విక్రయాల కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం వాట్సప్ ద్వారా కాని సెల్ ఫోన్ ద్వారా ఫిర్యాదులు, సమాచారం అందజేసేందుకు అందుబాటులో వుండే యాంటీ డ్రగ్ కంట్రోల్ విభాగం 8712659123 సెల్ ఫోన్ నెంబర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమాచారం అందజేసిన వారి వివరాలకు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తునట్లు తెలిపారు. పల్లెల్లో ర్యాలీలు, సదస్సులు నిర్వహించి డ్రగ్స్ అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా సరిహద్దుల్లో కట్టుదిట్టమైన నిఘాతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. అటు గంజాయి వాడుతున్న వారిని సైతం గుర్తించి వైద్య సదుపాయం అందించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా సరిహద్దులో ఉన్న ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌గఢ్ నుంచి రోడ్డు మార్గాల ద్వారా మత్తు పదార్థాలు రవాణా జరుగకుండా తనిఖీలు పటిష్ఠం చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రజా పోరాటాలతోనే సింగరేణి పీహెచ్‌సీకి 108 వాహనం..ఫలించిన గిరిజన సంఘం కృషి



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూలై 15)జనాభా,విస్తీరణంపరంగా పెద్దమండలమైన సింగరేణికి 108 వాహనం లేక వైద్య సేవలు అందక ఎజన్సీ గ్రామీణుల అవస్థలపై తెలంగాణ గిరిజన సంఘం,సీపీఐ(ఎం) పెద్ద ఎత్తున పోరాడి, ప్రజాప్రతినిధులకు,అధికారులకు వినతిపత్రం ఇచ్చింది. దీనిపై ప్రభుత్వంలో స్పందన వచ్చి కారేపల్లి పీహెచ్‌సీకి 108 వాహనాన్ని కేటాయించిందని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు. సోమవారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం హాయంలో వైద్యశాఖ మంత్రి హరీష్‌రావుతో పాటు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు గిరిజన సంఘం లేఖలు రాసిందన్నారు. నూతన ప్రభుత్వం వచ్చిన తర్వాత 108 అవశ్యకత, పీహెచ్‌సీని సీహెచ్‌సీగా అఫ్‌గ్రేడ్ పై వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ వివరించటం,కలెక్టర్ కు వినతిపత్రాలు రూపంలోను సమర్పించటం జరిగిందని తెలిపారు. ఏజెన్సీ గిరిజన మండలం కారేపల్లికి 108 వాహనం కావాలని ఈనెల 12న ఖమ్మం కలెక్టరేట్ లో గిరిజన సమస్యలపై జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ నిర్వహించిన సమీక్షా సమావేశాల్లో వైద్య సమస్యలను లెవనెత్తిన ఫలితంగా స్పందిందిన కలెక్టర్ ముజుమ్మిల్ ఖాన్ కారేపల్లి పీహెచ్‌సీకి 108ను కేటాయించార న్నారు. ఇక కారేపల్లి పీహెచ్‌సీని సీహెచ్‌సీ మార్చేటానికి గిరిజన సంఘం ఐక్యపోరాటాలు చేస్తుందని భూక్యా వీరభద్రం అన్నారు. 108 సాధనకు కృషి చేసిన భూక్యా వీరభద్రంను కారేపల్లి మండల గిరిజన సంఘం అధ్యక్షకార్యదర్శులు అజ్మీర శోభన్‌నాయక్,బానోత్ బన్సీలాల్, తేజావత్ చందర్‌లు మండల ప్రజలు అభినందించారు.

# జల్లేపల్లి పాఠశాల విద్యార్థులకు తరగతులను బోధించిన జిల్లా కలెక్టర్ ముజామ్మి ల్ ఖాన్



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :** తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను ఖమ్మం కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సందర్శించారు. సోమవారం జల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలెక్టర్ క్లాస్ రూంలో విద్యార్థులకు పాఠాలు బోధించారు. తాను ఐ.ఏ.ఎస్ స్థాయి కి ఎదగడానికి పడిన కష్టాలను విద్యార్థులకు వివరించారు. చదువు తో పాటు ఆటల్లో కూడా ముందుండాలని కలెక్టర్ అన్నారు. ఒక్కసారి పరీక్షలో పెయిల్ అయినా మరోసారి ప్రయత్నించాలన్నారు. కష్టం వచ్చినప్పుడు ధైర్యం కోల్పోకుండా ఉండాలని ఆయన తెలిపారు. పాఠశాలకు కావల్సిన మౌళిక సదుపాయాల గురించి కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో కలెక్టర్ మొక్కలు నాటారు. కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు డి. రాజేష్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకట కృష్ణారావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సింగరేణి మండల వాసులు...





**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూలై 15)మండల కేంద్రానికి చెందిన తాళ్లూరి వెంకట కృష్ణారావు దశదినకర్మ ఖమ్మంలో సోమవారం జరిగింది. ఈ దశదిన కర్మకు మండలానికి చెందిన పలువురు వివిధ పార్టీలకు చెందిన నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భం గా ఖమ్మంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు పాల్గొని వెంకటకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వెంకటకృష్ణ కారేపల్లి మండల కేంద్రంలోని రుణచ కళామందిర్ థియేటర్‌కు చాలా కాలం పాటు మేనేజర్‌గా పనిచేశారు. ఇటీవల అనారోగ్యంతో అకాల మృతి చెందిన కృష్ణారావుకు కారేపల్లి మండల వ్యాప్తంగా మంచి పేరు ఉంది.

# ఆసైన్డ్ పట్టా ఉన్నా భూములు పేదలకు అప్పగించాలి

### ప్రజావాణిలో అఖిల పక్షం నాయకుల వినతి..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి జూలై 15)సింగరేణి మండలం కమలాపురం రెవిన్యూ గ్రామ పరిధిలో పేదలకు ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ భూమి అక్రమణలకు గురైందని దానిని లబ్ధిదారులకు అప్పగించాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. కమలపురం రెవిన్యూ పరిధిలోని సర్వే నెం.147లో 112 ఎకరాలు అసైన్డ్ భూమి ఉంది. ఆ భూమి 1995 సంవత్సరంలో చీమ్నాతండా, బటితండా లకు చెందిన 18 మంది పేదలకు 80 ఎకరాలు,రోడ్ల క్రింద 10 ఎకరాలు రోడ్డు క్రింద పోగా మిగిలినా 22 ఎకరాలను 2011లో మేకలతండా, దుబ్బతండా చెందిన పేదలతో పాటు లంగిపోయిన నక్సల్స్‌కు పునరావాసం క్రింద ప్రభుత్వం పంపిణి చేసింది. పేదలకు అసైన్డ్ పట్టాలిచ్చిన అధికారులు వాటికి హద్దులు చూపక పోవటంతో లబ్ధిదారులు సాగు చేయలేదు. అప్పటి నుండి ఆ భూమిని కొందరు గిరిజన,గిరిజనేతరులు అక్రమించుకున్నారు. అసైన్డ్ హక్కులున్న పేదలు భూమిపై వెళ్ళితే దౌర్జన్యం చేస్తున్నారని బాధితులు అఖిల పక్షాన్ని ఆశ్రయించారు. దీనిపై కలెక్టరేట్ ప్రజావాణిలో అఖిల పక్షం ఆధ్వర్యంలో బాధితులు వినతిని సమర్పించారు. ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, బానోత్ బన్సీలాల్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్,గుగులోత్ మంగ్యానాయక్,ఎన్డీ మండల అధ్యక్షులు వై.ప్రకాష్,మాస్ ల్కెన్ జిల్లా నాయకులు గుగులోత్ తేజానాయక్,దారావత్ సక్రు, బాధితులు సఫావట్ రమేష్,వనోత్ నందరాం,భూక్యా భగవాన్,గుగులోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## తెగటానికి సిద్ధంగా ఉన్న పేరంటాళ్ల చెరువు కట్ట... మళ్లీ పాత సినిమా యె.....షురూ..

దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) - అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని అన్న చందంగా ఉంది దమ్మపేట పేరంటాళ్ల చెరువు పరిస్థితి. గత సంవత్సరం కురిసిన భారీ వర్షాల కారణంగా చెరువు అలుగు పడటమే కాకుండా చెరువు కట్ట పూర్తిగా దెబ్బతిని నీళ్ల ప్రవాహానికి కొట్టుకుపోవడంతో చెరువు కింద పడుతున్న వరి పంటలు నేలకొరిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిన విషయం తెలిసిందే. అంతేకాకుండా వర్షాలు కారణంగా అధిక ప్రవాహంతో ప్రవహించిన నీరు వెళ్లడానికి సరైన కాలువలు లేక ఇరుకు కాలవలలో ప్రవహించలేని నీరు స్వర్గీయ కామవరపు పురుషోత్తమ శాస్త్రి ఇంటి ప్రక్కనున్న యాదవులు ఇళ్లల్లోకి నీరు ప్రవహించి ఇళ్లు నీట మునగటం ప్రతి సంవత్సరం జరుగుతున్న తంతు. ఇంత జరుగుతున్నా ఈ సమస్యను పరిష్కరించే నాధుడు లేక, సమస్య పరిష్కారం మార్గం దొరకక నీట మునిగిన నివాసాల వారు దిక్కుతోచని పరిస్థితులను ఎదుర్కొనేవారు. ఇది ఇలా ఉంటే చెరువు కట్ట పూర్తిగా దెబ్బతిని మట్టి పూర్తిగా కొట్టుకుపోవడంతో ఇటీవల వర్షాకాలం



సమీపిస్తున్న తరుణంలో సంబంధిత అధికారులు హడావుడి చేసి తూతూ మంత్రంగా సుమారు 200 ట్రాక్టర్ల మట్టితో గండిపడ్డ చెరువు కట్టను పూడ్చారు. గత రెండు మూడు రోజుల నుంచి కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలకు చెరువులో అధిక నీరు చేరడంతో మళ్లీ పేరంటాల చెరువు కట్ట నావల్ల కాదు మహాప్రభో అంటూ కట్ట తెగటానికి మళ్లీ సిద్ధంగా ఉంది. ఇలా ఇప్పటికే పలుమార్లు ఈ తంతు జరిగినా సమస్య శాశ్వత పరిష్కారం కోసం ఎవరు పట్టించుకోకపోవడం శోచనీయం. ఈ సంవత్సరం కూడా చెరువు కట్ట విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక పలు పార్టీల నాయకులు, సంబంధిత అధికారులు సమస్య ఉన్న చోటుకి చుట్టం చూపులా వచ్చి హడావుడి చేసి వెళ్లిపోవడం ఆనవాయితీగా మారింది. ఇకనైనా శాశ్వత పరిష్కారం కోసం ఆలోచించి సమస్యను పరిష్కరించాలని రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## అమ్మ మాట- అంగన్ వాడీ బాట..





అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)- మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం అంగన్వాడి సూపర్వైజర్లు గంగాజలం, అరుణ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాల్లో ర్యాలీ చేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నుండి ఈనెల 20వ తేదీ వరకు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆదేశానుసారం రెండున్నర ఏళ్ళు దాటిన చిన్నారులను అంగన్వాడీ కేంద్రాల్లోని ప్రీ ప్రైమరీ పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రతిరోజు గ్రామాల్లో ర్యాలీ చేస్తూ అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల నమోదు సంఖ్య పెంచడమే లక్ష్యన్నారు. 20వ తేదీ పిల్లలందరికీ సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, మహిళా సమైక్య సంఘాలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత ముఖ్యం..

**-ఎర్రగుంట పిహెచ్సి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం..**



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్‌న్యూస్)- పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత ముఖ్యమని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కె ప్రియాంక సూచించారు. సోమవారం ఎర్రగుంట పిహెచ్సి ఆధ్వర్యంలో గిరిజన బాలికల గురుకులం అన్నపురెడ్డిపల్లి, కోయకట్టుగూడెం గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు పలువురులను పరీక్షించి జ్వర పీడితులకు రక్త పూతల సేకరణ చేసి ఔషధాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులు , దోమల నివారణ, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య విద్యపై అవగాహన కల్పించారు. గురుకుల పాఠశాలలోని పరిసరా, వంటగది, స్టాక్ రూమ్ను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలని, ఆహారం వేడిగా ఉన్నప్పుడే పిల్లలకు వడ్డించాలన్నారు, త్రాగునీరు కలుషితం వల్ల వచ్చే వ్యాధుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పీ కృష్ణయ్య, శారా రాణి, చంద్రకాంత, దుర్గాభవాని, కోటేశ్వరావు, పల్లె దావకాన వైద్యులు ఆశా కార్యకర్తలు, గురుకులా ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## త్రివేణి పాఠశాలలో "హౌజ్ ఎలక్షన్స్"





లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)- స్థానిక లక్ష్మీదేవిపల్లిలోగల త్రివేణి పాఠశాలలో 'హౌజ్ ఎలక్షన్స్' ప్రక్రియలో భాగంగా ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతను విద్యార్థి దశనుంచే అలవర్చాలనే సదుద్దేశంతో బ్యాలెట్ బాక్స్ ఏర్పాటు, ఓటర్ స్లిప్స్ వంటి నమూనాలతో కెప్టన్, వైస్ కెప్టన్ ఎంపిక చేయడంలో విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల డైరెక్టర్స్ శ్రీ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, గొల్లపూడి జగదీశ్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వై.వి.సురేష్, శ్రీనివాస్ సింగ్ మరియు వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఫాతిమా, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శివాలయంలో అన్నదానం



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్). మండల కేంద్రంలో ప్రముఖశైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో మేనేజర్ పాకల వెంకటరమణ పర్యవేక్షణలో సోమవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, గోత్రనామార్చనలు, ధూపసేవా ,నాగ హారతి, ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని అన్నపురెడ్డిపల్లి గ్రామానికి చెందిన వేముల గోపాలరావు జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు శేషగిరిరావు- రత్నకుమారి, సత్యనారాయణ,లక్ష్మి దంపతులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది మాట్లాడుతూ ప్రతి సోమవారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసే అన్నదాన కార్యక్రమానికి అన్నదాతలుగా పాల్గొనదలచిన భక్తులు ఆలయ సిబ్బంది సెల్ నెం 9959108107 ను సంప్రదించాలన్నారు.

## పానుగంటి చిత్రపటానికి నివాళులు అర్పించిన ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీ మేనేజర్ కళ్యాణ్

దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్ )- ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దమ్మపేట మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ పానుగంటి సత్యం చిత్రపటానికి స్థానిక ఫామ్ ఆయిల్ ఫ్యాక్టరీ మేనేజర్ కళ్యాణ్ గౌడ్ , సిబ్బంది సోమవారం పానుగంటి నివాసంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అప్పారావుపేట పామాయిల్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు పానుగంటి సత్యం చేసిన కృషిని పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ మేనేజర్ కళ్యాణ్ గౌడ్ గుర్తు చేసుకున్నారు. ఈ క్రమంలోనే పానుగంటి సత్యం కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను కోరారు. పరామర్శించిన వారిలో ఫ్యాక్టరీ సిబ్బంది బాలకృష్ణ,రాధాకృష్ణ,గంగయ్య, నాగబాబు, కార్తీక్ లు ఉన్నారు.



సూర్య
www.suryaa.com
మంగళవారం 16, జులై 2024

# అంగన్ వాడి కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుక వెళ్తాను

**-వర్షాన్ని సైతం లెక్కచేయకుండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట నిరసన ధర్నా**
**-భారీ ఎత్తున తరలి వచ్చిన అంగన్వాడీ కార్యకర్తలు**
**-అసెంబ్లీ సమావేశాల్లో అంగన్వాడీల సమస్యల పై మాట్లాడుతాను.**
**-డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తా**
**- హామీ ఇచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**






భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) – జీవో నెంబర్ 10 రద్దు చేయాలని అంగన్వాడీ టీచర్స్ కు రూ 2 లక్షలు , హెల్పర్ రూ 1 లక్ష ఇస్తూ కొత్త జీవో జారీ చేయాలని, అంగన్ వాడి కార్యకర్తల సమస్యలు రేవంత్ రెడ్డి సర్కార్ వెంటనే పరిష్కరించాలంటూ సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు అంగన్వాడి కార్యకర్తలు సోమవారం భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. భద్రాచలం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి అంగన్వాడి కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వరకు ర్యాలీగా చేరుకొని వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గొడుగులు వేసుకొని తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ నిరసన ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నేపథ్యంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు జిలకర పద్మ మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలను బలవంతపు పదవి విరమణ ఆపివేయాలని డిమాండ్ చేశారు. పదవి విరమణ పొందిన అంగన్వాడీ కార్యకర్తలకు సగం జీతం పెన్షన్ రూపంలో అందించాలని కోరారు. అదేవిధంగా అంగన్వాడీ కార్యకర్తలు అనేక సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న పెండింగ్ బిల్లుల సమస్యను వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న నిరసన శిబిరాల వద్దకు వచ్చి ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక పరిష్కరిస్తానని అన్నారని గుర్తు చేసారు. తమ న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగనవాడి ల సమస్యలు పరిష్కరించకపోతే త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**-మీ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరిస్తా. ఎమ్మెల్యే తెల్లం హామీ....**

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన ధర్నా కార్యక్రమం సమాచారాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు హుటాహుటిన క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకొని అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని, ఈనెల 24 నుండి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలలో అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తానని , శిశు సంక్షేమ శాఖ మంత్రి, కమిషనర్ వారి దృష్టికి తీసుకెళ్తానని, అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలన్నీటిని ప్రభుత్వం వీలైనంత త్వరగా పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో నూతనంగా ప్రభుత్వం ఏర్పడ్డ నేపథ్యంలో ఒక్కొక్క సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిష్కరిస్తూ వస్తున్నారని అంగనవాడి కార్యకర్తల సమస్యను కూడ ప్రభుత్వం దృష్టిలో ఉందని కచ్చితంగా అంగన్వాడీ కార్యకర్తలకు న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చిన అనంతరం ఎమ్మెల్యేకు పలు డిమాండ్లతో కూడిన ఒక మెమోరాండం అందజేసి నిరసన ధర్నా కార్యక్రమాన్ని విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంపీ నర్సారెడ్డి, సీనియర్ నాయకులు గడ్డం స్వామి ,ఎర్రంశెట్టి వెంకట రామారావు ,బండారు శరత్, బాబు, అప్పారి రాము, చుక్కా మాధవరావు, నాగరాజు, లక్ష్మణ్ ,అజయ్ కుమార్, అంగన్వాడి కార్యకర్తలు నాగశీల సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి లో దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

-అదనపు కలెక్టర్ విద్యాచందన





కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య(మేజర్ న్యూస్)– ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి గన్యాతో కలిసి అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి, జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా ఆమె దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలు అడిగి తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

## ఇల్లందులో భద్రత ధోరణి కార్యక్రమం

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా యంవిటిసి వారి ఆధ్వర్యంలో ఇన్స్పెక్టర్స్, పిట్ సేఫ్టీ కమిటి సభ్యుల భద్రత ధోరణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ హాజరై మాట్లాడుతూ సురక్షితమైన, ఆరోగ్యకరమైన పని వాతావరణాన్ని సృష్టించడంలో భద్రత ధోరణి కార్యక్రమం ఎంతో కీలకమని, ప్రమాదాలను గుర్తించడానికి, వాటికి ప్రతిస్పందించడానికి అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలను ఉద్యోగులకు అందించడం ద్వారా సంస్థ ప్రమాదాలను తగ్గించగలవన్నారు. తద్వారా ఉద్యోగులను రక్షించుటకు, ఉత్పాదకతను ప్రోత్సహించుటకు దోహద చేస్తాయన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఉద్యోగి ప్రమాదాలపై, రిస్క్ మేనేజమెంట్, సేఫ్టీ ఆపరేటింగ్ సిస్టం, సంస్థ లో అవలంబిస్తున్న నూతన టెక్నాలజీ, రెగ్యులేషన్, మైన్స్ యాక్ట్, తదితర ప్రతి విషయంలో అవగహన పెంచుకోవాలని, సింగరేణి సంస్థను ఎటువంటి ప్రమాదాలు లేని సంస్థగా తీర్చిదిద్దుటలో అందరు భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్ఓటూజియం మల్లారపు మల్లయ్య, అధికారుల సంఘం అధ్యక్షుడు శివ ప్రసాద్, యం.వి.టి.సి మేనేజర్ మహేష్, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం బ్రాంచ్ కార్యదర్శి నాగేశ్వరరావు వివిధ గనుల, విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.



# చింతలచెర్వు వెంకటాద్రి సేవలు చిరస్మరణీయం



చర్ల, సూర్య (మేజర్ న్యూస్)– ఏజెన్సీ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేసిన స్వతంత్ర సమరయోధుడు, తామ్రపత్ర గ్రహీత చింతలచెర్వు వెంకటాద్రి సేవలు చిరస్మరణీని భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలోని శైలజా విహార్ లో సోమవారం నిర్వహించిన చింతలచెర్వు వెంకటాద్రి 38వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెంకట్రావు చింతలచెర్వు వెంకటాద్రికి ఘన నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో అంతగా సౌకర్యాలు లేనప్పుడే ఈ ప్రాంతంలోని రైతాంగాన్ని సంఘటితపరిచి సొసైటీ ఏర్పాటుకు కారకుడయ్యారని,ఏజెన్సీ వరప్రదాయినిగా పేరుగాంచిన తాలిపేరు ప్రాజెక్టు నిర్మించేందుకు ఆయన ఎనలేని కృషి చేశారన్నారు. తాను చర్ల ప్రాంతంలో వైద్యుడిగా పనిచేసినప్పుడు వెంకటాద్రి కుమారుడు సివికే రావుతో తనకు అనుబంధం ఉండేదని గుర్తు చేసుకున్నారు. వారి కుటుంబం పేద ప్రజల కోసమై చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. తండ్రి, తాతల సేవా పుణికిపుచ్చుకున్న మనుమడు, హైకోర్టు న్యాయవాది సివి సతీష్ వారి పెద్దల సేవా వారసత్వాన్ని కొనసాగిస్తూ మండలంలో పలు రహదారుల ఏర్పాటు, పాఠశాలలకు మౌలిక వసతుల కల్పనకు కృషి చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావును, చింతలచెర్వు వెంకటాద్రి, జీవీకే రావులతో సన్నిహితంగా ఉండే కొవ్వూరి వెంకట్రావు, మాదిరెడ్డి సూర్యనారాయణ లను చింతలచెర్వు కుటుంబీకులు ఘనంగా సన్మానించారు. చర్ల మండలంలోని మారుమూల గిరిజన గ్రామాలలో రైతుల సౌకర్యం కోసం చెక్ డ్యాములు ఏర్పాటు చేయాలని న్యాయవాది సివి సతీష్ కోరగా సాధ్యాసాధ్యాలను పరిశీలించి చెక్ డ్యాముల నిర్మాణానికి నిధులు తీసుకువచ్చే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా విద్యార్థినులకు స్టేషనరీ సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈదయ్య, టీపీసీసీ సభ్యుడు నల్లపు దుర్గాప్రసాద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చీమకుర్తి వీరభద్రం, కాంగ్రెస్ అధికార ప్రతినిధి చీమలమర్రి మురళీకృష్ణ, రౌతు నరసింహారావు, బండారు రామకృష్ణ, మేడిచర్ల వీరకుమార్, తడికల లాలయ్య, చింతూరి వెంకటరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆవుల విజయభాస్కర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇందుల బుచ్చిబాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు చీమకుర్తి సాయి చరణ్, ఆవుల పుల్లారావు, తాటి రామకృష్ణ, ఎంపీటీసీ మడకం పద్మజ, మాజీ సర్పంచ్ ఎలకం నరేంద్ర, యాలం రమేష్, కురిచేటి పురుషోత్తం, కడెం లోహిత్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సై రాణా ప్రతాప్ ఆధ్వర్యంలో విస్తృత దాడులు

**7 క్వింటాళ్ల బియ్యం పట్టివేత కిరాణా దుకాణాల్లో నిషేధిత గుట్కా పాకెట్లు స్వాధీనం**

జూలూరుపాడు:జూలై 15 సూర్య (మేజర్ న్యూస్)ఎస్సై బానోత్ రాణా ప్రతాప్ మండలంలో విస్తృతంగా వరుస దాడులు నిర్వహించారు.బేతాళపాడు గ్రామంలో అక్రమంగా తరలించేందుకు నిలువ ఉంచిన 7 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.ఎస్సై రాణా ప్రతాప్ వివరాలను తెలిపారు.కూరాకుల గోపయ్య అనే వ్యక్తి ఇంట్లో అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉన్న 7 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకొని గోపయ్య పై కేసు నమోదు చేసామని తెలిపారు.మండల కేంద్రంలోని కిరాణా దుకాణాలను ఎస్సై రాణా ప్రతాప్ తమ సిబ్బందితో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.రెండు వేరు వేరు కిరాణా దుకాణాల్లో సుమారు 12500 రూపాయల విలువగల గుట్కా ప్యాకెట్లను స్వాధీన పరుచుకున్నారు. షాపు యజమానులైన మిట్టపల్లి మణికంఠ,బానోత్ ప్రసాద్ లపై కేసు నమోదు చేసారు.ఈ సందర్భంగా ఎస్సై రాణా ప్రతాప్



మాట్లాడుతూ మండలంలో నిషేధిత గుట్కా,రేషన్ బియ్యం,పేకాట వంటి అక్రమ కార్యకలాపాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో ఎవరైనా ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడితే తమకు సమాచారం ఇవ్వాలని,సమాచారం ఇచ్చిన వారి వివరాలను గొప్పంగా ఉంచుతామని తెలిపారు.ఈ దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ లు దయానంద్,శ్రీనివాస్ రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# యోహాన్ కుటుంబ సభ్యుల పరామర్శించిన అంకిరెడ్డి కృష్ణారెడ్డి



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)– ఇటీవల అనారోగ్య సమస్యతో బాధపడుతూ మృతి చెందిన యోహాన్ కుటుంబ సభ్యులను జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి పరామర్శించారు. సోమవారం చంద్రుగొండ లోని అంబేద్కర్ నగర్ లోని నందమూరి యోహాన్ ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులు పరామర్శి ఓదార్చారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించి ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి సురేష్, నన్నక సంపత్, రాయలు రమేష్, ఎస్.కె అన్వర్, బుంగ శీను, పుల్లయ్య, మహనోహర్, వెంకటేశ్వర్లు, రాములు, చిన్నబ్బాయి, మాజీ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి, బదుగు కృష్ణవేణి, మెకానిక్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# రికవరీని నిలుపుదల కాదు..తక్షణం రద్దు చేయాలి..

**-హామీలు అమలు చేయకుండా కేసీఆర్ ఇచ్చిన పైసలు లాక్కుంటారా...!?**

**-బిఆర్ఎస్ ఎప్పుడూ ప్రజల పక్షమే...**

**-కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి**

**-రికవరీ నిలుపుదల పట్ల వృద్ధులు హర్షం..**

**-కేటిఆర్, చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మికి ధన్యవాదాలు తెలిపిన వృద్ధులు...**




కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– కాకులను కొట్టి... గద్దలకు పెట్టినట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వదిలిపెట్టి.. వృద్ధులకు ఆసరా కింద కేసిఆర్ ఇచ్చిన సొమ్ములను వసూలు చేసే పనిలో ఉందని, చేతనైతే సాయం చేయాలి కానీ... ఇలా రికవరీల పేరుతో అడ్డగోలు నిర్ణయాలు తీసుకుని వృద్ధులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని, రికవరీని నిలుపుదల చేయడం కాదు పూర్తిగా రద్దు చేయాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పింఛన్ రికవరీని తాత్కాలికంగా నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల కేటీఆర్ కు, కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మికి పలువురు వృద్ధులు ధన్యవాదాలు తెలిపారు. వృద్ధుల పక్షాన నిలబడి ప్రభుత్వానికి తమ బాధను తెలియజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ కెసిఆర్ నాయకత్వంలో టిఆర్ఎస్ ఎప్పుడు ప్రజల పక్షాన నిలిచిందని, జీవితపు చివరి అంచుల్లో ఉన్న వృద్ధులకు పెద్దకొడుకులా వృద్ధులకు ఆసరా పించన్ ద్వారా చేయూతనందించారన్నారు. అడ్డగోలు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా.. వృద్ధుల నోటికాడ కూడు లాక్కునేందుకు చర్యలు చేపట్టడం సరి కాదన్నారు. పించను పైసలు పెంచుతామని చెప్పి వృద్ధుల వద్ద రికవరీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్క వృద్ధులు, రైతుబంధు ఆర్థిక సాయం రైతులు, స్కాలర్షిప్ల, రియంబర్స్మెంట్ రాక విద్యార్థులు, జాబ్ క్యాలెండర్ రాక నిరుద్యోగులు, సమయానికి జీతాలు రాక ఉద్యోగులు ఇలా అన్ని రంగాల ప్రజలు ఇబ్బందులు పడుతురన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బంగారు తెలంగాణ కాస్తా బాధల తెలంగాణగా మారిందని ఎద్దేవా చేశారు. వేల కోట్లు స్కాంలు చేసే రాజకీయ నాయకులు, బడా బాబులను వదిలిపెట్టి నెలకు రెండు మూడు వేలు పించను తీసుకునే వృద్ధుల వద్ద రికవరీల పేరుతో వసూళ్లు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. పింఛన్ రికవరీని తాత్కాలికంగా నిలుపుదల చేయడం కాదని, తక్షణం రద్దుచేసి కొంతమంది వృద్ధుల రికవరీ చేసిన సొమ్మును తిరిగి చెల్లించాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్ చేశారు.

# నిబంధనల ప్రకారం జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగుల బదిలీలు

## – ఆర్సిఓ గురుకులం ఉమ్మడి ఖమ్మం జిల్లా రీజియన్ వెంకటేశ్వరరాజు

భద్రాచలం, సూర్య (మేజర్న్యూస్) – ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గురుకుల పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్లు, ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న నాలుగో తరగతి సిబ్బందికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం బదిలీలు చేయడం జరిగిందని ఆర్సిఓ గురుకులం ఖమ్మం రీజియన్ వెంకటేశ్వరరాజు తెలియజేశారు. సోమవారం పిఎంఆర్సి భవనంలోని సమావేశ మందిరంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ ఆదేశాల మేరకు కమిటీ సభ్యుల సమక్షంలో గురుకుల పాఠశాల, కళాశాలలో పనిచేయుచున్న జూనియర్ అసిస్టెంట్లు, ల్యాబ్ అసిస్టెంట్లు, మల్టీ పర్పస్ వర్కర్, కిచెన్ సహాయకులకు కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 40 శాతం సిబ్బందికి బదిలీలు చేయవలసి ఉండగా 26 మందిని బదిలీ చేశామని, అందులో జూనియర్ అసిస్టెంట్లు 5, ల్యాబ్ అసిస్టెంట్లు 7, కార్యాలయం సహాయకులు 5, మల్టీపర్పస్ వర్కర్లు 7, కిచెన్ సహాయకులు 2, కౌన్సిలింగ్ ద్వారా బదిలీ చేశామని ఆయన తెలిపారు. ఈ బదిలీల ప్రక్రియ ఎటువంటి పొరపాట్లు లేకుండ పారదర్శకంగా చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గురుకులం ఏవో నరేందర్, పర్యవేక్షకుడు కృష్ణార్జున, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దేవదాస్, గురుకులం సిబ్బంది చంటి, గణేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# ఫారెస్ట్ కార్పొరేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన చైర్మన్ పొదెం

భద్రాచలం, సూర్య (మేజర్న్యూస్) – హైదరాబాదులోని బొటానికల్ గార్డెన్లో ఫారెస్ట్ కార్పొరేషన్ అభివృద్ధి పనులను తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ పొదెం వీరయ్య సోమవారం పరిశీలించారు. ఫారెస్ట్ కార్పొరేషన్ చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి ఫారెస్ట్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు కార్పొరేషన్ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. నర్సరీలు, బీడీ ఆకుకు సంబంధించిన వివరాలను చైర్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ పొదెం వీరయ్య మాట్లాడుతూ... ఫారెస్ట్ కార్పొరేషన్ ద్వారా అనేక మంచిపనులు చేపట్టాలని, వాటి వల్ల సమాజానికి మేలు కలిగేలా చూడాలని అధికారులను కోరారు. వివిధ పనులకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయాలని, కాలానుగుణంగా ఈ ప్రణాళికలను అమలు చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. మొక్కల పెంపకాన్ని ఒక బాధ్యతగా స్వీకరించి ఆ దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. అడవుల సంరక్షణ బాధ్యత అందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఈడి ఏకో టూరిజం రంజిత్నాయక్, ఫారెస్ట్ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ స్కైలాక్స్, ఫారెస్ట్ కార్పొరేషన్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# మహిళలను ఆర్థికంగా బలోపేతం చెయ్యడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశం





**– జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్‌న్యూస్) – మహిళలను ఆర్ధికంగా బలోపేతం చెయ్యడమే మహిళా శక్తి పథకం ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన మహిళా శక్తి పథకంపై అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సులో అన్ని మండలాల ఎంపీడీవోలు, ఏపీఎంలు, మహిళా సంఘసభ్యులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్ సభ్యులు, ఆఫీస్ బేరర్‌లకు మహిళా శక్తి పథకంపై అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.మహిళలకు జీవనోపాధి కల్పించాలని, వారిని ఆర్థికంగా కోటీశ్వరులని చెయ్యాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ పథకాన్ని జిల్లాల్లో విజయవంతంగా అమలుపరచాలని తెలిపారు. స్వయం సహకారక సంఘాల ద్వారా పలు రకాల పరిశ్రమలను ఏర్పాటు చేసి మహిళలు అభ్యున్నతికి ఈ పథకం తోడ్పడుతుందని తెలిపారు. మహిళా సంఘాలు వారు ఏర్పాటు చేసే ప్రతి పరిశ్రమపైన అవగాహన, ధైర్యం ఉంటేనే వారు విజయం సాధిస్తారని తెలిపారు. మహిళా సంఘాలు ఏర్పాటు చేసే చిన్న పరిశ్రమలు వాటి ద్వారా తయారయ్యే వస్తువుల మార్కెట్, ప్రజల అవసరమైన వస్తువులు చేయడం ద్వారా విజయం సాధించవచ్చని సూచించారు. సంఘాలు స్థాపించే చిన్న పరిశ్రమలు పూర్తి నాణ్యత పాటిస్తూ, ఆకర్షణీయమైన ముద్ర రూపొందించుకోవాలని సూచించారు. మహిళా సంఘాలు చిన్న పరిశ్రమలైన పెరటి కోళ్ల పెంపకం, తేనెటీగల పెంపకం, ఆ జోల పెంపకం, చేపల పెంపకం, పాడి పరిశ్రమ, కుట్టు మిషన్ కేంద్రాలు, మీసేవ కేంద్రాలు, ఆహార పదార్థాల తయారీ కేంద్రాలు, డబ్బా వాలా కేంద్రాలు తదితర చిన్న పరిశ్రమలు స్థాపించడం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చని తెలిపారు. మహిళా సంఘంలోని గ్రూప్ సభ్యులందరూ సమన్వయంతో కృషిచేసి అభివృద్ధి సాధించాలని తెలిపారు. సంఘాలు ఏర్పాటు చేసే ప్రతి పరిశ్రమలో ఎంత ఆదాయం వస్తుందనే అంచనా వేసుకోవాలని తెలిపారు. మహిళా సంఘాలకు ఏదైనా చిన్న పరిశ్రమల స్థాపనకు కావలసిన శిక్షణ కూడా అందిస్తామని కలెక్టర్ తెలిపారు. అన్ని మండలాల ఎంపీడీవోలు, ఏపిఎంలు వారి లక్ష్యాల కోసం మహిళా సంఘాలపై ఒత్తిడి తేవద్దని వారికి అవగాహన ఉన్న పరిశ్రమల ఏర్పాటుపై ప్రోత్సహించాలని సూచించారు. రానున్న సంవత్సర కాలంలో జిల్లా లక్ష్యం వ్యవసాయం, చేపల పెంపకం, పాడిపరిశ్రమ, కోల్డ్ స్టోరేజ్ ప్రయోగాత్మకమైన పద్ధతుల ద్వారా అభివృద్ధి సాధించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విద్యాచందన, జడ్పీ సీఈవో చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి బాబురావు, ఉద్యానవనశాఖ అధికారి సూర్యనారాయణ, పశుసంవర్ధకశాఖ అధికారి పురందరేశ్వర్, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఏపీఎం, మహిళా సంఘ సభ్యులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, ఆఫీస్ బేరర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేలకు వినతి పత్రం అందజేసిన అఖిలపక్ష నేతలు





ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) ఏజెన్సీ తలాపున ప్రవహించే గోదావరి నది జలాల పై నిర్మించే సీతారాం ప్రాజెక్టు కాలువల వల్ల పుంపు హౌసులు సంపుల వల్ల ఏజెన్సీ ప్రాంత రైతాంగం భూములను నష్టపోతున్నారని, ప్రభుత్వము చట్టాలు ప్రాజెక్టుల కింద నష్టపోతున్న వారిని ప్రథమ లబ్దిదారులుగా గుర్తించాలని చెబుతున్నా పాలకులు దానిని పెడ చెవిన పెడుతున్నారని అఖిలపక్ష నేతలు పేర్కొన్నారు.ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య బంధం నాగయ్య ఆలేటి కిరణ్ నూతన పాటి వెంకటేశ్వర్లు సదరు సీతారామ ప్రాజెక్టు పై ఎమ్మెల్యేలకు వివరిస్తూ గోదావరి నది జలాలపై నిర్మించే ఎత్తిపోతల దుమ్ములగూడెం ప్రాజెక్టును ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం 2006 సం?లో ఇందిరా సాగర్ రాజీవ్ సాగర్ ల పేర్లతో శంకుస్థాపన చేసి శ్రీకారం చుట్టారని, మాజీ ముఖ్యమంత్రి కే.సి.ఆర్ దానిని సీతారం ప్రాజెక్టు గా నామకరణం చేసి రోళ్లపాడు చెరువు వద్ద శంకుస్థాపన చేసారని తెలిపారు.మొదట ఈ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందించాలనే సంకల్పంతో ప్రారంభించామని కెసిఆర్ తెలిపి డిజైన్ మార్చి మోసం చేశారన్నారు.పాలకులు స్వార్ధపూరిత ఆలోచనలతో ప్రాజెక్టు డిజైన్లను మార్పులు చేస్తు ఇల్లందు నియోజకవర్గ ఏజెన్సీ ప్రాంతా నికి చుక్క నీరు రాకుండా చేస్తున్నారని తెలిపారు. ఇప్పుడు ఉన్న డిజైన్ వల్ల మొదటి దశలో ఉమ్మడి ఖమ్మం వరంగల్ జిల్లాల పరిధిలోని 26 మండలాలకు నీరు అందుతుందని తారువాత ధశలో మిగితా ప్రాంతలకు విస్తరింపజేస్తమని అందులో 16 ఏజెన్సీ ప్రాంత మండలాలు ఉనప్పటికీ మైదాన ప్రాంత 10 మండలాల ఆయకట్టులో సగం కూడా ఉండదన్నారు. గోదావరినది జాలాలను కృష్ణానది ఆయకట్ట గ్యారెంటీ కోసం తీసుకెళ్ళడం కంటే ముందు ఇల్లందు నియోకవర్గ ప్రాంతనికి సాగునీరు అవసరాలు తీర్చాలని ఆ తరువాతే బయటి ప్రాంతాలకి తీసుకెళ్ళాలని అన్యాయం జరుగుతే ఏజెన్సీ రైతాంగం ప్రతిఘటిటిస్తుందని తెలిపారు.ఇకనైనా ప్రజా ప్రతినిధులు నోరు విప్పాలని ముందుగా జిల్లా మంత్రి, ఎమ్మెల్యేలకు ఏజెన్సీ ప్రాంత సాగునీరుకోసం గోదావరి జలాల సాదన కమిటీ ద్వారా తెలిపామని, జిల్లాలోని మిగతా ఎమ్మెల్యేలు పై విషయాలను పరిశీలించి గోదావరి జలాలు ఏ ఒక్కరి సొత్తు కాదని అందరికీ అందేలా చూడాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిదులగా వారి పై ఉన్నదన్నారు.అనంతరం పినపాక,భద్రాచలం,ఇల్లందు ఎమ్మెల్యేలకు వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు బుర్ర వెంకన్న పాల్గొన్నారు.

# వార్డుల్లో సమస్యలు పరిష్కరించండి....

**– కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన టీఆర్ఎస్ కౌన్సిలర్లు**



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. పారిశుద్ధ్యం లోపించిందని, దీని మూలంగా ప్రజలకు సీజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నదని వారు పేర్కొన్నారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించని ఎడల దశల వారి పోరాటాలను చేయాలని నిర్ణయించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు జెకె శ్రీను, సిలివేరి అనిత, ఎలమందల వీణ,వాంకుడోత్ తా, సదా బిందు చీమల సుజాత, తోట లలితా శారద,పాబోలు స్వాతి, కో ఆప్షన్ సభ్యులు రబ్బు, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిలువేరి సత్యనారాయణ, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రొటరీ క్లబ్ ప్రమాణోత్సవ వేడుక



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)– రొటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం స్థానిక భద్రాచలంలోని జూనియర్ కాలేజ్ సెంటర్లో గల గుప్తా కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు, ఇన్స్టాలేషన్ ఆఫీసర్ గా రోటరీ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మల్లాది వాసుదేవరావు, గెస్ట్ ఆఫ్ హానర్ రోటరీ డిప్యూటీ గవర్నర్‌గా సాంబశివరావు, పాస్ట్ ప్రెసిడెంటు పలివెల భూషణ్ రావు పాల్గొన్నారు. నూతన అధ్యక్షుడిగా దారా బాలాజీ రావు, కార్యదర్శిగా నూకల విద్యాసాగర్ ట్రెజరర్‌గా వందవాసు శ్రీనివాసరావు లచే రోటరీ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మల్లాది వాసుదేవరావు ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు ప్రకటించబడ్డాయి.కార్యక్రమంలో ఇమీడియట్ పాస్ట్ ప్రెసిడెంట్ శ్రీమహాలక్ష్మి నూతన అధ్యక్షుడు దారా బాలాజీ రావు బాధ్యతలు అప్పగించారు. అదేవిధంగా పూర్వ కార్యదర్శి నూతన కార్యదర్శికి చార్టర్ బైలాస్ అందచేసారు.అదేవిధంగా పాత కోశాధికారి నూతన కోశాధికారి ఆడిట్ చేసిన క్లబ్ అకౌంట్స్ అందచేయడం జరిగినది.నూతన సభ్యులుగా పచ్చినీలం బాల కృష్ణ మహేంద్ర , తోటమల్ల బాలయోగి, డాక్టర్ సంతోష్, కొండవీటి సందీప్ , పోకాల మోహన్ కృష్ణ మారం వెంకటేశ్వర రెడ్డి కొదమూరు రామకృష్ణారావు శేషు కుమార్ అసిస్టెంట్ గవర్నర్ పలివెల భూషణ్ రావు ప్రమాణ స్వీకారం చేశారు.అదేవిధంగా క్లబ్ ప్రెసిడెంట్ ఎలక్ట్ పలివెల రవికుమార్ ఫాస్ట్ ప్రెసిడెంట్స్ మోతుకూరి వీరయ్య వాసిరెడ్డి అజయ్ కుమార్, యశోదా రామచందర్ రావు, రాజా రెడ్డి,బ్రహ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, మధుసూదన్‌రావు, ప్రెసిడెంట్ నామ్ ని షేక్ అజీమ్, వైస్ ప్రెసిడెంట్ విష్ణు, మొలకల వరలక్ష్మి, క్లబ్ సభ్యులు, అతిథులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కార్యాలయం ముందు అంగన్వాడిల ధర్నా



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుతో భద్రాద్రి కొత్తగూడెం ఇల్లందు శాసనసభ్యుల క్యాంపు కార్యాలయం వద్ద ఐసీడీఎస్ ఇల్లందు,టేకులపల్లి ప్రాజెక్టుల అంగన్వాడి టీచర్లు హెల్పర్లు సోమవారం ధర్నా నిర్వహించారు. ఉదయం 10 గంటలకే నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి అంగన్వాడి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం చేరుకొని వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ధర్నా చేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నేతలు ఈసం వెంకటమ్మ, అబ్దుల్ నబి లు మాట్లాడుతూ జీవో నెంబర్ 10 ని వెంటనే రద్దు చేయాలని అంగన్వాడీ కార్యకర్తలను బలవంతపు పదవి విరమణ ఆపివేయాలని డిమాండ్ చేశారు. పదవి విరమణ పొందిన అంగన్వాడీ కార్యకర్తలకు సగం జీతం పెన్షన్ రూపంలో అందించాలని కోరారు. అదేవిధంగా అంగన్వాడీ కార్యకర్తలు అనేక సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న పెండింగ్ బిల్లుల సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న నిరసన శిబిరాల వద్దకు వచ్చి ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక విస్మరిస్తున్నారన్నారు.అంగన్వాడిలతో పెట్టుకుంటే గత ప్రభుత్వాలకి పట్టిన గతే రేవంత్ ప్రభుత్వాన్ని కూడా పడుతుందని హెచ్చరించారు. అంగన్‌వాడిల సమస్యలు పరిష్కరించే అంతవరకు ఉద్యమాన్ని ఆపేది లేదని తేల్చి చెప్పారు.



–సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తా.–ఎమ్మెల్యే కోరం కనకయ్య హామీ

అంగన్వాడిల ధర్నా విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్య హుటాహుటిన క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకొని అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నారు. అనంతరం అంగన్వాడి సమస్యలపై ఈనెల 24 నుండి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలలో అంగన్వాడీల సమస్యలను ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కోరం కనకయ్య హామీ ఇచ్చారని తెలిపారు. కమీషనర్ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క కు ఉత్తరాలు రాసి సమస్యను వారి దృష్టికి తీసుకెళ్తానని వారు అన్నారు. అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలన్నీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కారానికి కృషిచేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఇల్లందు మండల కన్వీనర్ తాళ్లూరి కృష్ణ మాట్లాడారు , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆలేటి కిరణ్ కుమార్, డీ వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి కాళంగి హరికృష్ణ, ఎస్ ఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు బయ్యా అభిమన్యు లు సంఘీభావం తెలిపారు.అంగన్వాడి రెండు ప్రాజెక్టు ల లీడర్లు రాంబాయి,ఫాతిమా,పాయం సారమ్మ,ధనమ్మ, కోమరం జయశ్రీ, ఆలేటి సంధ్య, సోమలక్ష్మి, అరుణ, కుమారి, అలివేలు మంగ,దీప్తి, యాకమ్మ, వెంకటమ్మ, తిరుమల, సుభద్ర, ఆంధ్రజ్యోతి, పద్మ, దయావతి కమల, సుజాత, శ్రీలత, దేవమని, శారద, రమ ,టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షులను ఘనంగా సన్మానించిన లయన్ మాధవరెడ్డి



భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్)– భద్రాచలం పట్టణంలో ఉన్న గుప్తా ఫంక్షన్ హాల్ నందు రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షులు ధార బాలాజీరావుకు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ నేపథ్యంలో రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం అధ్యక్షులు ధారా బాలాజీ రావు ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన భద్రాచలం ప్రముఖ సామాజిక సేవకులు లయన్ మాధవరెడ్డి అధ్యక్షులు ధారా బాలాజీరావుకు బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు.. ఈ నేపథ్యంలో కార్యదర్శి నూకల విద్యాసాగర్, కోశాధికారి వందనం శ్రీనివాస్. వారికి బొకే అందించి అభినందనలు తెలిపారు.

## బోనాల జాతర ఆహ్వాన కరపత్రికల ప్రారంభోత్సవం..

అన్నపురెడ్డిపల్లి, సూర్య( మేజర్ న్యూస్)– మండల కేంద్రంలో గల శ్రీ శ్రీ శ్రీ అంకమ్మ తల్లి బోనాల జాతర ఆహ్వాన కరపత్రికలను ఆలయ ప్రాంగణంలో సోమవారం ఆలయ చైర్మన్ పానుగంటి రాఘవులు గ్రామ పెద్దలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, శివాలయ పునర్నిర్మాణ ధర్మకర్త, ఆలయ అభివృద్ధి ప్రదాత మారగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈనెల 21వ తేదీ ఆదివారం జరుగు శ్రీ శ్రీ శ్రీ అంకమ్మ తల్లి బోనాల జాతరలో గ్రామంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం మంగళ తోరణం, గ్రామ బొడ్రాయి, ముత్యాలమ్మ, పెద్దమ్మ తల్లి బొట్టు పెట్టి పిలుపు కార్యక్రమం, ఉదయం 8 గంటలకు అమ్మవారికి నైవేద్యం, గుడి బోనం సమర్పించుట, 9 గంటలకు గ్రామ ఆడబిడ్డల బోనం ఎత్తుకొని ఊరేగింపుగా ఆలయానికి విచ్చేసి బోనం సమర్పణ కార్యక్రమాలు, 11 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాల వినియోగం ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, హరిహర ఫౌండేషన్ సభ్యులు, మహిళా భక్తులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# సీతారామ ప్రాజెక్టు పనులను అడ్డగించిన రైతాంగం

### –మండల భూములకు ప్రాజెక్టు నీరు అందించాలని డిమాండ్
### –అఖిలపక్షం నేతల ఆధ్వర్యంలో తహాశీల్దార్ కు వినతి పత్రం

జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)– మండల రైతాంగ భూములకు సీతారామ ప్రాజెక్టు కాలువ ద్వారా సాగునీరు అందించాలని సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సరిహద్దు వినోభనగర్ గ్రామ సమీపంలో కొనసాగుతున్న ప్రాజెక్టు పనులను మండల రైతాంగం,అఖిలపక్ష రాజకీయ పార్టీలు అడ్డుకొని నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు కాలువను జూలూరుపాడు మండల ప్రాంత రైతుల భూముల్లోంచి పోతున్నప్పటికీ మండల రైతాంగ భూములకు సాగు నీరు ఇవ్వకపోవడం సరైంది కాదన్నారు. ప్రాజెక్టు కాలువకు లింకు కాలువ పనులను చేపడుతూ పక్క జిల్లాలోని కాలువకు అనుసంధానం చేస్తూ ప్రభుత్వం తీసుకున్న ద్వంద నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు .భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీతారామ ప్రాజెక్టు కాలవలు నిర్మించే క్రమంలో ఈ జిల్లాలో పాత డిజైన్ ప్రకారం నిర్మాణం చేపట్టి మండల రైతాంగానికి నీళ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. భద్రాద్రి జిల్లా కు మొదటగా ప్రాజెక్టు కాలువ ద్వారా నీరు ఇవ్వడానికే ప్రాధాన్యత నివ్వాలని, జూలూరుపాడు మండలంలోని చెరువులు, కుంటలకు పిల్ల కాలువలు నిర్మించేందుకు తక్షణమే నిధులను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మండలంలోని దండాల చెరువు,శనగచెరువు,ఎర్ర చెరువు,కప్పలకుంట చెరువు,జమ్మికుంట చెరువు లకు పిల్ల కాలువల నిర్మాణాలు చేపట్టాలని చెరువులకు కుంటలకు నీరు అందించి మండలాన్ని సస్యశ్యామలం చేయాలని కోరారు. కాకతీయుల కాలంలో నిర్మించిన పోలారం చెరువు గండి పూడ్చి పోలారం చెరువును రిజర్వాయర్ గా నిర్మించి సీతారామ ప్రాజెక్టు నీళ్లను నింపి మండలాన్ని పంటలతో పచ్చగా సస్యశ్యామలం చేసేందుకు ప్రభుత్వం నిధులు ఇవ్వాలని కోరారు.భద్రాద్రి జిల్లా ప్రాంత రైతాంగానికి నీరు ఇవ్వకుండా పక్క జిల్లాకు తరలించేందుకు నిర్మిస్తున్న లింకు కెనాల్ నిర్మాణాన్ని తక్షణమే నిలుపుదల చేయాలని అఖిలపక్షం నేతలు డిమాండ్ చేశారు. స్వరాష్ట్రం కొరకు రైతాంగం కూడా పోరాటం చేసారని,నేడు సాధించిన తెలంగాణలోనే రైతులకు న్యాయం లభించడం లేదన్నారు.ఉమ్మడి జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు సీతారామ ప్రాజెక్టు నీటిని పక్క జిల్లాకు తరలించే ప్రయత్నం చేయటం సరైనది కాదని







అఖిలపక్షం నాయకులు ఆరోపించారు. నీళ్లదోపిడికి ప్రభుత్వం పూనుకుంటే ఈ ప్రాంత రైతాంగం సరైన గుణపాఠం చెప్తుందని అఖిలపక్షం నాయకులు హెచ్చరించారు.అనంతరం మండల రైతులకు న్యాయం చేయాలని తహాశీల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జాటోత్ కృష్ణ,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్ర నరేంద్ర కుమార్,ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు ఎస్ కే ఉమర్ మియా,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జిల్లా నాయకులు ఏదులాపురం గోపాలరావు, సిపిఐ మండల కార్యదర్శి గుండెపెన్ని వెంకటేశ్వర్లు,సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా మండల కార్యదర్శి బానోత్ ధర్మ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి వల్లోజి రమేష్,బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు తంబర్ల నరసింహారావు,వివిధ పార్టీల నాయకులు రైతులు ఎస్కే చాంద్ పాషా, బానోత్ మధు,వల్లమల చంద్రరావు, లకావత్ శ్రీను,పొన్నగంటి వెంకటేశ్వర్లు, ఈశ్వర్, లింగాల వీరభద్రం,గార్లపాటి వెంకటి, గాదె కృష్ణయ్య,గడిదేశి కనకరత్నం,బానోత్ నాగేశ్వరావు కొండే వీరయ్య ,బానోత్ రూప, నరసింహారావు,జర్పుల మల్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్తుల శ్రమదానంతో.......బురద రోడ్డుకు మోక్షం





**-పాలకుల పట్టింపులేని తనం**
**-మండిపడుతున్న ప్రజానీకం**
**-రాజకీయ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు**

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)- వర్షాకాలంలో ఆ రహదారిలో నడక నరకప్రాయంగా మారుతుంది. చిన్న వర్షం వచ్చినా ఆ రహదారి బురదమయంగా మారి ప్రజలు నడవడానికి వీలు లేకుండా ఉంటుంది. తమ సమస్యను అధికారులకు ఏళ్ల తరబడి విన్నవించినా వారు పట్టించుకోకపోవడంతో గ్రామస్తులే స్వచ్ఛందంగా రహదారికి మరమ్మత్తులు చేసుకున్నారు. చర్ల మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న దండుపేట కాలనీ గ్రామానికి వెళ్లే రహదారిలో వర్షాకాలం నడక నరకంగా మారుతుంది. గత సంవత్సరం తాలిపేరు కుడి కాలువలో పూడిక తీసే క్రమంలో పూడిక తీసిన మట్టిని కాలువకు ఆనుకొని ఉన్న రహదారిపై పోయడంతో నే అసలు సమస్య మొదలైందని, చిన్నపాటి వర్షం వచ్చినా రోడ్డు బురదమయంగా మారి ఆ రోడ్డుపై వెళ్లాలంటే నరకం కనబడుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని చిన్నారులు పాఠశాలకు వెళ్లాలంటే ఈ బురద రోడ్డు మీదుగానే నడిచి వెళ్లాలని, అత్యవసర పరిస్థితులలో అంబులెన్స్ కు సమాచారం అందిస్తే వారు తమ గ్రామానికి రావడానికి నిరాకరిస్తున్నారని గ్రామస్తులు తెలుపుతున్నారు. అత్యవసర పరిస్థితులలో అంబులెన్స్ రాకపోతే తమ ప్రాణాలకు దిక్కెవరిని వారు ప్రశ్నిస్తున్నారు. నీటి పారుదల శాఖ అధికారులకు, మండల అధికారులకు, గ్రామపంచాయతీ అధికారులకు చెప్పీ చెప్పి విసిగిపోయి చివరకు గ్రామస్తులే పూనుకొని గ్రామంలో విరాళాలు సేకరించి రహదారిని తాత్కాలికంగా మరమ్మత్తులు చేయిస్తున్నామని, ఓట్లు అడిగేటప్పుడు మాత్రం తమపై వల్లమాలిన ప్రేమ చూపించే రాజకీయ నాయకులు ఇప్పుడు మొహం చాటేసుకొని ఎక్కడ దాక్కున్నారని గ్రామస్తులు ప్రశ్నించారు. రహదారిని మరమ్మత్తులు చేయించడం తమకు తలకు మించిన భారమే అయినప్పటికీ తాము ఈ పనికి పూనుకున్నామని ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి తమ



గ్రామానికి శాశ్వత ప్రాతిపదికన రహదారి నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు. కాగా భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ఒక ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనడానికి సోమవారం చర్లకు వచ్చారని తెలుసుకున్న దండుపేట కాలనీ గ్రామస్తులు ఎమ్మెల్యేను కలిసి తమ సమస్యను విన్నవించగా స్వయంగా దండుపేట కాలనీ రహదారిని పరిశీలించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే దండుపేట కాలనీ గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు.



# ఇల్లందు కేబుల్ ఆపరేటర్స్ అధ్యక్షుడిగా కూన కిరణ్



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు కేబుల్ ఆపరేటర్ సమావేశం సోమవారం నాడు స్థానిక ఆల్మట్టి ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆపరేటర్లు నూతన అధ్యక్షుడిగా కూన కిరణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కూన కిరణ్ మాట్లాడుతూ అధ్యక్ష పదవి బాధ్యతలను స్వీకరించి తనకెంతో సంతోషంగా ఉందని, యూనియన్ బలోపేతానికి తోడ్పడుతానని, తన ఎన్నికకు సహకరించిన ఆపరేటర్లకు, వినియోగదారులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ప్రధాన కార్యదర్శి గా మాచర్ల వేణు, గౌరవ అధ్యక్షులుగా అన్న భత్తుల ఐలయ్య , గౌర సలహాదారులుగా మాడిశెట్టి రాములు, ఉపాధ్యక్షులుగా సునీల్ పాసి, కార్యదర్శులుగా కాశాని రాజేష్, ఆవుల మహేష్, కోశాధికారి గా కనపర్తి అంజిబాబు, కార్యవర్గ సభ్యులుగా ఫయాజ్, వేంపల్లి శీను ,రామ్ చందర్ ,గోపి ,మామిడి శ్రీధర్, రమేష్ ,హరి ,వేమూరి శీనును ఎన్నుకోన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఆపరేటర్లు రాములు, కుటుంబరావు, బాల, మాజీ కార్యదర్శి ఐలయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మా హక్కులకై పోరాడితే అక్రమ అరెస్టు చేస్తారా??

**- లంబాడి హక్కుల పోరాట సమితి ఆగ్రహం**

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-భారత రాజ్యాంగంలో ఏజెన్సీ ప్రాంతంలో మా హక్కుల కోసం మేం పోరాడుతుంటే అక్రమ అరెస్టు చేసి నిర్బంధిస్తారా అంటూ ప్రభుత్వ తీరు పట్ల లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం హైదరాబాదులో తలపెట్టిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం ముట్టడికి బయలుదేరిన లంబాడి హక్కుల పోరాట సమితి ఇంచార్జ్ గుగులోత్ మోహన్ నాయక్, మండల అధ్యక్షుడు రామ్ దాస్ రాథోడ్, జిల్లా నాయకులు సీతారాం నాయక్ ను చంద్రగుండ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ మోహన్ నాయక్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఏజెన్సీ చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజకీయ పదవుల్లో రిజర్వేషన్లు ఉంటాయి కానీ, రాజ్యాంగంలో పొందుపరిచిన ఏజెన్సీ చట్టాలపై, తమ హక్కులపై, రిజర్వేషన్లపై, మేము పోరాడుతుంటే ఆ వారిపై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేయటం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఇలాంటి అక్రమ అరెస్టులు ఎన్ని చేసినా మా హక్కుల కోసం లంబాడి హక్కుల పోరాట సమితి నిరంతరం పోరాడుతుందని హెచ్చరించారు.



# గ్రామ సమస్యలను పరిష్కరించండి

**-పంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం అందజేత**

జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్)- మండల పరిధిలోని గుండెపుడి గ్రామ పంచాయితీ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శి హారిక కు సిపిఎం శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుండెపుడి గ్రామ పంచాయతీ పరిధిలో సమస్యలకు నిలయంగా మారిందని,పారిశుద్య పనులు జరగడం లేదని వివరించారు. రోడ్డుకి ఇరువైపులా పిచ్చి మొక్కలు, వర్షపు నీరు నిల్వ వుండటంతో దోమలు విజృంభిస్తున్నాయని,దింతో ప్రజలు విష జ్వరాలు డెంగు, మలేరియా, టైపాయిడ్, లాంటి రోగలకు గురవుతున్నారని తెలిపారు. గ్రామంలో కోతులు,వీధి కుక్కలా బెడద ఎక్కువగా వుండటంతో ప్రజలు, విద్యార్థులు బయటకు రావాలంటే భయబ్రాంతులకు గురవుతున్నారని తగిన చర్యలు చేపట్టాలని కోరారు.దోమల నియంత్రణకు ఫాగ్గింగ్, బ్లీచింగ్ చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు వల్లమల్ల చందర్ రావు,భానోత్ మధు,సిపిఎం గ్రామ శాఖ సభ్యులు వల్లమల్ల దానయ్య, బోడ లక్ష్మ,జమ్మి యశ్వంత్, అనగంటి దనమయ్యా తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ వీధుల్లో ప్రతి వీధిలైటు వెలగాలి

**- వర్షాకాలంలో ప్రజలు ఇబ్బంది పడకూడదు**

**- అధికారులను ఆదేశించిన చైర్మన్ దమ్మలపాటి**

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డుల్లో స్తంభాలపై ఏర్పాటుచేసిన ప్రతి వీధిలైట్ వెలగాలని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం నాడు స్థానిక ఫిల్టర్ బెడ్ లో మున్సిపల్ అధికారులు సిబ్బందితో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచినీటి సరఫరాపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.వర్షపు నీటి మూలంగా లైట్లలో కార్బన్ చేరి అక్కడక్కడ వీధిలైట్లు వెలగక పోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ప్రత్యేక కార్యచరణ మొదలుపెట్టి ప్రతి వీధిలైటు వెలిగేలా చూడాలని చైర్మన్ చెప్పారు.వర్ష కాలం దృష్ట్యా నీరు కలుషితం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, బ్లీచింగ్, ఆలం కలిపి నీరు కలుషితం కాకుండా చర్యలు, అదే విధంగా వార్డ్ లలో వీధి లైట్లు అన్నియు వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బంది కి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కొక్కు నాగేశ్వరరావు,మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
మంగళవారం 16, జులై 2024

# మానవత్వం చాటుకున్న చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, సిఐ రమేష్‌కుమార్‌లు



**– వృద్ధురాలికి తన ఇంటిని ఇప్పించడంపై హర్షం వ్యక్తం చేసిన స్థానికులు**

కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) – ఆపదలో ఉన్నప్పుడు సాయం చేస్తే వారు దేవుని కన్నా గొప్పవాళ్లు అనీ నిరూపించారు మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, రెండోవ టౌన్ పట్టణ సీఐ రమేష్ కుమార్‌లు. పూర్తి వివరాలలోకి వెళ్తే రామవరం 7వ వార్డులో సావిత్రమ్మ అనే 90 సంవత్సరాల వృద్ధురాలు నివాసం వుండేది. ఆమెకు కుటుంబ సంబంధికులు ఎవరూ లేరు. ఆమెకి ఉన్న ఒకే ఒక ఆధారం ఆమె సోదరుడు శ్యామ్. చెల్లెలు అంటే అన్నకి పంచప్రాణాలు. అన్నకు పెళ్లి అయిన తర్వాత భార్య కొడుకు కూడా చనిపోవడంతో తర్వాత అన్న ఇంకో పెళ్లి చేసుకున్నాడు. కాలక్రమేనా ఆమె అన్న కూడా చనిపోయిన తర్వాత వదిన కూడా ఏడో నెంబర్ బజార్లో ఉంటున్న ఇంటికి తాళం వేసుకొని వెళ్లిపోయింది. సావిత్రమ్మ కూటి కోసం అక్కడక్కడ వంటలు, పనులు చేసుకుంటూ జీవితం



వెళ్లబుచ్చుతుంది. ఆమెకి కూడా వయస్సు మీద పడుతుంది పనిచేయలేని స్థితికి చేరుకుంది తిరిగి రామవరంలోని తన అన్న ఇంటి దగ్గరికి వచ్చింది. కానీ ఇంటికి వేరే తాళం వేసి ఉండడంతో ఆమెకి ఏమి చేయాలో తెలవక ఎండనక వాన ఆనక ఇంటి బయట కాలం వెళ్లపుచ్చుతుంది. అలా బాధపడుతున్న విషయం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మికి టూ టౌన్ సీఐ రమేష్‌కుమార్‌కి , తెలియడంతో వాళ్ళు వచ్చి మున్సిపల్ సిబ్బంది సహాయంతో ఆ ఇంటి తాళం పగలగొట్టి దగ్గర ఉండి ఇల్లు మొత్తం శుభ్రం చేయించి ఆమె ఉండడానికి తగిన ఏర్పాట్లు చేశారు. ఇది చూసిన జనం కర్తవ్యంలోనే కాదు తోటివారిని ఆదుకోవడంలో కూడా పోలీసులు, ప్రజాప్రతినిధులు ముందు ఉటామనిని వాళ్ళు నిరూపించారని పలువురు ప్రశంసించారు. మంచి మానవత దృక్పథంతో వృద్ధురాలికి అన్ని విధాలుగా అండగా ఉన్న సిఐ రమేష్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ సీతాలక్ష్మిని పలువురు అభినందించారు.

ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ చౌహాన్, జవాన్ రామారావు, టూ టౌన్ ఏఎస్ఐ ఇస్తరి, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వరరావు, కానిస్టేబుళ్లు రాజా, వజ్జా వెంకటేశ్వర్లు, ఆర్.పి.సునీత, పారిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి పాఠశాల ఉపాధ్యాయుల పోస్టుల భర్తీలో పారదర్శకత పాటిస్తాం

**– హామీ ఇచ్చిన అధికారులు**

**–సామాజిక కార్యకర్త కర్నే బాబురావు**

మణుగూరు,సూర్య(మేజర్ న్యూస్)– సింగరేణి పాఠశాల ఉపాధ్యాయుల పోస్టుల భర్తీలో పారదర్శకత పాటిస్తామని ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా ఎంపిక ఉంటుందని సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ జీఎం బి. నికోలస్ మేడం హామీ ఇచ్చారని సామాజిక కార్యకర్త కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు. మణుగూరు ఏరియా పివి కాలనీ సింగరేణి పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బందిని ఒక విద్యా సంవత్సరం 2024–25 విద్యా సంవత్సరానికి మాత్రమే తాత్కాలిక ప్రాతిపదికన టీచింగ్, నాన్–టీచింగ్ సిబ్బంది సేవలను పొందేందుకు అనుమతి కొరకు అప్లికేషన్ పెట్టుకున్న ప్రతి అభ్యర్థిని




ఇంటర్వ్యూకు పిలుస్తామని జీఎం ఎడ్యుకేషన్ బి. నికోలస్ హామీ ఇచ్చారని తెలిపారు. ఈ మేరకు సింగరేణి హై స్కూల్ హెచ్ఎం ఈజీ స్వరూప రాణి కి తగు ఆదేశాలు జారీ చేశామని దీంతోపాటు మణుగూరు ఏరియా సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ హై స్కూల్ లో నాన్ టీచింగ్ కొరకు అప్లికేషన్ పెట్టుకున్న ప్రతి ఒక్క దరఖాస్తుదారులను తప్పకుండా ఇంటర్వ్యూకి పిలుస్తామని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సోమవారం ఆమెను కలిసి వినతిపత్రం అందజేసిన కర్నే బాబురావు కు హామీ ఇచ్చారని ఎటువంటి సిఫారసులకు తావు లేకుండా అర్హులకు తప్పకుండా న్యాయం చేస్తామని తనతో అన్నారని కర్నే బాబురావు తెలిపారు. స్కూల్ బస్సుల జాప్యంపై సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే పరిష్కరించి బస్సులను అందుబాటులోకి తెచ్చిన సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ అధికారులకు ఏరియా జి ఎం దుర్గం రామచందర్ కి, పాఠశాల కరస్పాండెంట్ రమేష్ కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# సంత టెండర్లలో అవినీతిపై విచారణ జరిపించాలి




**కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్లకార్డులతో నిరసన బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) – వారాంతపు సంత టెండర్లలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించి, సంత టెండరును రద్దు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పార్టీ శ్రేణులతో కలిసి ప్లకార్డులతో కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ కొత్తగూడెం మున్సిపల్ పరిధిలో గతంలో ఎన్నడూ లేని విధంగా అవినీతి జరుగుతుందని అందుకు ఉదాహరణ వారాంతపు సంత టెండర్, దినసరి మార్కెట్ టెండర్‌లో కాంట్రాక్టర్లు సిండికేట్ అయి ప్రభుత్వ ఆదాయానికి గండి పండిందని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీకి ప్రధాన అదయంగా ఉన్న సంత టెండర్ గతంలో సుమారు రూ.51 లక్షలు



పలుకగా ఈ ఏడాది నిర్వహించిన టెండర్‌లో కేవలం రూ.8,61,000 లకు మాత్రమే టెండర్ దక్కించుకొని మున్సిపాలిటీకి రూ.43 లక్షలు గండి పడే విధంగా వ్యవహరించారని ఆరోపించారు. దినసరి మార్కెట్ దక్కించుకున్న కాంట్రాక్టర్,సంత టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ ఒక్కరే కావడంతోనే అవినీతి ఏ స్థాయిలో జరిగిందో అర్థం అవుతుందన్నారు. నియోజకవర్గంలో షాడోగా వ్యవహరిస్తున్న వ్యక్తి ఇదంతా నడిపిస్తూ మున్సిపాలిటీ ఆదాయానికి దినసరి మార్కెట్, సంత టెండర్ లో రూ.60 లక్షలకు పైగా నష్టం జరిగేలా చేశారని ధ్వజమెత్తారు. సంతలో వ్యాపారస్తులకు సరైన సౌకర్యాలు కల్పించడం లేదని అదే విధంగా మునిసిపాలిటీ వారు సూచించిన ధర కంటే అధికంగా వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. టెండర్లలో జరిగిన అవినీతికి పరోక్షంగా సహకరిస్తున్న మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని, వారాంతపు సంత టెండర్‌లు రద్దు చేయాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్, రంజిత్, సరోజ, కళ్యాణ్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న వారికి సేవా చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుంది

**– 35వ వార్డు కౌన్సిలర్ బండారి**

కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) – ఆపదలో ఉన్న వారికి సేవా చేయడం ఎంతో సంతృప్తి ఉంటుందని 35 వార్డు రుక్మాంగధర్ బండారి అన్నారు. సోమవారం బండారి పుట్టినరోజు సందర్భంగా అనారోగ్యంతో బాధపడుతున్న దేవరపల్లి భాస్కర్‌ను సహచరులతో కలిసి పరమార్శించారు. పుట్టినరోజు సందర్భంగా ఏదో ఒక మంచి పని చేయాలని ఉద్దేశంతో దేవరపల్లి భాస్కర్‌కి తమ వంతు నెల రోజులకు సరిపడే నిత్యావసర వస్తువులు, రూ. 3000 నగదు అందజేయడం జరిగిందన్నారు. ఆపదలో ఉన్న వారికి సేవ చేయడం ఎంతో సంతృప్తి ఉంటుందని బండారి తెలిపారు. ఎప్పుడు అందరితో కలిసి మెలిసి ఉండే భాస్కర్ అనారోగ్యం పాలు కావడం దురదృష్టకరమని తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తంగేళ్ళ లక్ష్మణ్, రజనీకాంత్ బండారి, రాజు, జానీ, తిరుపతి, ఓంప్రకాష్ పండిట్, పవన్, కుమార్, మోహన్, పూర్ణ, ఆడప నవీన్, నరసింహ, వేణు, తదితరులు పాల్గొన్నారు.



# మొక్కలు నాటాలి, వాటిని పరిరక్షించాలి





**-ఎంపీడీవో బత్తిన శ్రీనివాస్.**

ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో అలాగే జిల్లా పరిషత్, ఆశ్రమ పాఠశాలలో అవసరమైనటువంటి ముఖ్యమైన ఔషధ గుణాలు కలిగినటువంటి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని ఇంచార్జీ ఎంపిడీఓ బత్తిన శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు గ్రామ పంచాయతీ పరిదిలో ఉన్నటువంటి నర్సరీల ద్వారా సేకరించిన, మొక్కలు గ్రామపంచాయతీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులుతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. ఈ మేరకు మండల పరిదిలోని రాయపాడు అనంతొగు ఆళ్లపల్లి పాతూరు రాఘవపురం మర్కోడు. నడిమి గూడెం గ్రామపంచాయతీలను సందర్శించి, స్థానికులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అడవులు అంతరించిపోతున్న నేపద్యంలో భావితరాలకు మొక్కలు పెంపకం ద్వారా ప్రాణవాయువును అందించే సంకల్పంతో జిల్లా కలెక్టర్ కృషి ద్వారా ఔషధ గుణాలు కలిగినటువంటి తులసి, రణపాల, ఉసిరి, చింత, వెలగ, వేప, రాగి, జువి, నేరేడు, కలబందతో పాటు వివిధ రకాల పుష్పాలు నేల ఉసిరి వీటితోపాటు పళ్ళ మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఆయా పాఠశాలలో ఉన్నటువంటి మొక్కలను ఆ గ్రామ ప్రజలందరూ కాపాడుకోవాలని భావితరాలకు ఆక్సిజన్ అందాలంటే వివిధ వ్యాధులనుండి రక్షణ పొందాలంటే ప్రతి గృహంలో ఈ మొక్కలు నాటుకోవాలని సూచించారు. ప్రతి ఇంట్లో ప్రతి వాడలో కనీసం ప్రతి ఒక్కరు నాలుగైదు మొక్కలు నాటాలని ఆ మొక్కలు నాటడమే కాకుండా వాటిని రక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలోపంచాయతి కార్యదర్శులు ఫణీంద్ర కుమార్, సతీష్, ప్రవీణ్, అన్వేష్, రమేష్, వెంకటేశ్వర్లు, నాగరాజు, జబ్బార్, త్రివేణి, విజయ్ కుమారి, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# 10 వ వార్డ్‌లో అమ్మ మాట- అంగన్వాడి బాట

**-ప్రారంభించిన వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ**



కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్)– మహిళా అభివృద్ధి –శిశు సంక్షేమ శాఖ తెలంగాణ ఆధ్వర్యంలో జరుగుతున్న అమ్మ మాట, అంగన్వాడి బాట ర్యాలీని పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ ప్రారంభించారు. సోమవారం 10వ వార్డులో జరిగిన అంగన్వాడీల బడిబాట కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ మూడు సంవత్సరాలు దాటిన పిల్లల్ని అంగన్వాడి ప్రీ ప్రైమరీ స్కూళ్లలో చేర్పించి మానసిక ఒత్తిడి లేని విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. పూర్వ పాఠశాల విద్యా కార్యక్రమాలలో భాగంగా రూపొందించిన పాఠ్య ప్రణాళిక అంశాలు ,బోధనా అంశాలు, పిల్లలకు మంచి అలవాట్లు, జ్ఞానంతో కూడిన విద్యా బోధన జరుగుతుందన్నారు. వీటన్నింటిని ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకి అందించడంలో ప్రోత్సహించాలని ఆమె తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఆటపాటలతో ఆనందంగా పిల్లలు ఇష్టపూర్వకంగా చదువులు నేర్చుకుంటారని ఆమె పేర్కొన్నారు. ఈ బడిబాట కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ఎన్ సరోజ ,డి నీలవేణి ,షహనాజ్ బేగం ఆయాలు వెంకట లక్ష్మి, కౌసల్య, చిన్నారులు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడీ బాట

ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్)– అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమంలో బాగంగా మండలపరిదిలోని రామాంజింగూడెం గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయకుమారి మాట్లాడుతూ రెండు సంవత్సరాలు నిండిన పిల్లలు అంగన్వాడీ కేంద్రం లో చేర్పించాలని అంగన్వాడి కేంద్రంలో నర్సరీ ఎల్.కే.జి యుకేజీ తరగతులు నిర్వహించటం జరుగుతుందన్నారు. ప్రవేట్ పాఠశాలకు పంపించ కుండా అంగన్వాడీ కేంద్రాలకు తమ పిల్లలను పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎడబ్లుటిఎస్ సుజాత, కళావతి, సుజాత ,భారతి, తదితరులు పాల్గొన్నారు.



# డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని గ్రామస్తులు రాస్తారోకో

**- రాస్తారోకోతో ట్రాఫిక్ అంతరాయం**

**- ఎస్సై హామీతో రాస్తారోకో విరమించిన గ్రామస్తులు**



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)– చంద్రుగొండ ప్రధాన సెంటర్ నుంచి జూలూరుపాడు వెళ్లే రహదారిలో డ్రైనేజీ నిర్మాణం వెంటనే చేపట్టాలని గ్రామస్తులు ఆర్ అండ్ బి రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దీంతో రోడ్డుకి ఇరువైపులా భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. విషయం తెలుసుకున్న సబ్ ఇన్స్ స్పెక్టర్ జి స్వప్న సంఘటన స్థలానికి చేరుకుని నిరసనకారులతో మాట్లాడి రాస్తారోకోను విరివింపజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా డ్రైనేజీ లేక మురుగనీరు రోడ్లపై ఉండటంతో దోమలు వృద్ధి చెంది అనారోగ్యాల పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ ఎన్ని అడుగుల్లో నిర్మిస్తారో తమకు సంబంధం లేదు మెజారిటీ గ్రామస్తులు నిర్ణయం మేరకు డ్రైనేజీ నిర్మించి తీరాలన్నారు. ఇటీవల గ్రామస్తులందరూ 28 అడుగుల్లో డ్రైనేజీ నిర్మించాలని ఏకాభిప్రాయానికి రావడం జరిగిందని. అదే విధంగా నిర్మించాలని డిమాండ్ చేశారు. ఇదే విషయంపై గ్రామస్తులు ఆర్ అండ్ బి డిఈ తో చరవానిలో మాట్లాడగా 20 రోజుల్లో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ రాస్తారోకో కు కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దతు తెలిపి రాస్తారోకోలో పాల్గొన్నారు.

# అమ్మ మాటఅంగన్వాడి బాట కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**– ఎనిమిదో వార్డు కౌన్సిలర్ కంచర్ల జమలయ్య**

కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్)– అమ్మ మాట అంగనవాడి బడిబాట కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని 8వ వార్డు కౌన్సిలర్ కంచర్ల జమలయ్య కోరారు. సోమవారం మున్సిపాలిటీపరిధిలోని పంజాబ్ గడ్డ 8వ వార్డులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపులో భాగంగా వార్డులోని పిల్లలు వారి తల్లిదండ్రులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జములయ్య మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో ప్రీ స్కూలు చేర్చుటకు వీలుగానే అమ్మ మాట అంగనవాడి బడిబాట కార్యక్రమం అంగనవాడి సేవలో ప్రీస్కూలు విద్య ఒక ముఖ్యమైన భాగమని తెలిపారు. అంగన్వాడీ డిపార్ట్మెంట్లో కొత్తగా ప్రీ స్కూలు పాఠ్య అంశం ప్రవేశ పెట్టిందన్నారు. మూడు సంవత్సరాలు దాటిన పిల్లల్ని అంగన్వాడి ప్రీ ప్రైమరీ స్కూళ్లలో చేర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు భాగ్యరేఖ, శైలజ, ముంతాజ్, వార్డు అభివృద్ధి కమిటీ సభ్యులు హరినాథ్, కోటేశ్వరరావు, ఎల్లయ్య, శివ, గంగ, భారతి, వీరమ్మ, తదితరులు పాల్గొన్నారు.





# రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించాలి

చర్ల, సూర్య (మేజర్ న్యూస్)– చర్ల మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్ నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు వెళ్లే రహదారి గుంతలు పడి ప్రజలు నడిచేందుకు కూడా తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తక్షణమే నూతన రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించాలని సిపిఎం పార్టీ చర్ల మండల కార్యదర్శి మచ్చ రామారావు డిమాండ్ చేశారు. సోమవారం సదరు రహదారిపై సిపిఎం సభ్యులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మచ్చా రామారావు మాట్లాడుతూ నిత్యం విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు, భక్తులు నడిచే రహదారి గుంతలు పడి రాళు తేలి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వర్షాకాలం నేపథ్యంలో రహదారి బురదమయమై వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇంత దరిద్రావస్థలో ఉన్న రహదారిపై ఎలా నడవాలని మండి పడ్డారు. మేజర్ గ్రామపంచాయతీ నుండి గాని మండల పరిషత్ అభివృద్ధి నిధుల నుండి గాని తక్షణమే రహదారి నిర్మాణానికి నీళ్లు కేటాయించి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పామర్ బాలాజీ సిఐటియు నాయకులు సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షర్స్ భవన్‌లో ఘనంగా వన మహోత్సం



కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్‌న్యూస్) – చుంచుపల్లి పెంఛనర్స్ భవన్లో ఉనిట్ అధ్యక్షులు పాపయ్య సారధ్యంలో ఘనంగా వన మహెూత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి వాటి ఆవస్కత గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో పబ్లిసిటీ కార్యదర్శి టి.సత్యానందం, బిఎస్ఎన్ఎల్ ఎంఆర్‌డివి శివరాంజీ, జిల్లా అధ్యక్షులు ఇజిఆర్ వెస్లీ, కార్యవర్గ సభ్యులు అనిల్ కుమార్, కోశాధికారి కేశవరావు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మహా పూర్ణహుతి హెూమం

చుంచుపల్లి, సూర్య (మేజర్‌న్యూస్) – మండల పరిధిలోని గౌతమ్ పూర్ గ్రామంలో గల శ్రీ కనకదుర్గ చంద్రమౌళీశ్వర ఆలయంలో శ్రీ వారాహిదేవి నవరాత్రులలో భాగంగా మహా పూర్ణహుతి హెూమాన్ని ఆలయ అర్చకులు అనిల్‌శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీ వారాహిదేవి పూజలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆటో ఫైనాన్స్ సంస్థల నుండి ఆటో డ్రైవర్లను కాపాడాలి

– రూ.12 వేలు ఇస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం అమలు చేయాలి
– ఆటో యూనియన్ రాష్ట్ర జేఏసీ జిల్లా నాయకులు మంద శ్రీనివాస్



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు 12000 ఇస్తామని హామీ ఇచ్చిన పథకాన్ని మంజూరు చేసి, ఉపాధి కల్పించి, ఆటో ఫైనాన్స్ సంస్థల నుండి తమను కాపాడాలని ఆటో యూనియన్ రాష్ట్ర జేఏసీ జిల్లా నాయకులు మంద శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కోరారు. సోమవారం కలెక్టర్‌కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

జిల్లా పరిధిలోని ఆటో డ్రైవర్లు కుటుంబ పోషణ కోసం ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నామని, జిల్లాలో ఆటో డ్రైవర్ల అధిక ఇబ్బందులు కష్టనష్టాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వలన మహిళలు ఆటోలో ఎక్కడమే మానేశారని, తద్వారా వారికి రోజుకి రూ.200 నుండి రూ.300 మిగలడమే కష్టంగా ఉందన్నారు. రోజువారి, నెలవారికి స్టీలు, ఫైనాన్స్ తట్టుకోలేక భార్య పిల్లలను పోషించుకోలేక ఇప్పటివరకు రాష్ట్రంలో 50 మంది ఆటో డ్రైవర్లు చనిపోయారని, మహాలక్ష్మి పథకానికి మేము వ్యతిరేకం కాదన్నారు. కానీ ఆ యొక్క పథకం వల్ల తమ జీవనోపాధికి భంగం కలిగించిందని, ఆటో డ్రైవర్లు తినడానికి తిండి లేక పిల్లలను పోషించుకోలేక ఇంటికి రాయులు కట్టుకోలేక మా బ్రతుకులు ఆగము ఆ గమ్యంగా మారాయి. ఈ కార్యక్రమంలో ఉస్మాన్, ఏ.వెంకన్న, సురేష్, వై.సురేష్, కూరపాటి రవీందర్, నాగరాజు, వెంకన్న, రాజు, చిన్న, రాము, సంపత్, దస్తగిరి, మంగపేట, సురేష్, సూదాం, నాగరాజు, సంతు, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు హెల్త్ కార్డులు పంపిణీ చేసిన జడ్జి కీర్తిచంద్రికరెడ్డి

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) – ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తిచంద్రికరెడ్డి సోమవారం స్థానిక న్యాయవాదులకు హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం న్యాయవాదులకు జారీ చేసిన 2024–25 సంవత్సరానికి సంబంధించి హెల్త్ కార్డులను అందజేయడం జరిగిందన్నారు. ఈ హెల్త్ కార్డు అనేది న్యాయవాది, వారి కుటుంబాలకు 2 లక్షల వరకు హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజ్ ఉంటుందని, ఏదైనా అనుకోని అనారోగ్య సంఘటనలు ఎదురైనప్పుడు సంబంధిత హాస్పిటల్‌లో న్యాయవాదులు క్లెయిమ్ చేసుకోవచ్చునన్నారు. ఏ ఒక్క న్యాయవాదికి కూడా హెల్త్ కార్డు అవసరం రాకుండా న్యాయవాదులు అందరూ మంచి ఆరోగ్యంతో ఉండాలని, న్యాయవాదులందరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే మీ వద్దకు వచ్చే కక్షిదారులకు సరైన న్యాయం చేయగలరని, ఈ సందర్భంగా చంద్రిక తెలిపిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు భూక్య రవికుమార్ నాయక్, ప్రధాన కార్యదర్శి కాంపల్లి ఉమామహేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి కీర్తికార్తిక్, కోశాధికారి సిహెచ్ నవీన్ కుమార్, ఎన్.చెన్నకేశవరావు ఎన్.మల్లికార్జునరావు, ఎస్.వెంకటనరసయ్య, దంతాల ఆనంద్, పి.బాలకృష్ణ, టి.మహేశ్వరరావు, యండి.కాసిం, ఎస్.వెంకటేశ్వర్లు, ఎస్.డి.రబ్బాని, ఏం.వినోద్, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి



చర్ల, సూర్య (మేజర్‌న్యూస్)– ప్రజా సమస్యల పరిష్కారానికై ఈనెల 22న తహసిల్దార్ కార్యాలయాల ముందు జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ భద్రాచలం డివిజన్ నాయకుడు దాసరి సాయన్న డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో పాలెం చుక్కయ్య అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలన్నారు.ఖరీఫ్ సాగు మొదలైనందున రైతులు ఆర్థిక ఇబ్బందులు పడకుండా ఉండేందుకు రైతు భరోసా నిధులను తక్షణమే విడుదల చేయాలని, రైతాంగ రుణాలను రద్దు చేయడంతో పాటు వారికి కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతుల గుర్తింపుకు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని, ధరణి పోర్టల్ ద్వారా ఉత్పన్నమైన సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని కోరారు. జీవన వ్యయాన్ని పరిగణనలోకి తీసుకొని వ్యవసాయ కార్మికులకు ఆసరా పథకాన్ని తక్షణమే అమలు చేయాలని అన్నారు. పోడు సాగుదారులందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 22వ తేదీన అన్ని తహసిల్దార్ కార్యాలయాల ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని, జూలై 29న కలెక్టరేట్ల ముందు జరగనున్న ప్రదర్శనలను, ధర్నాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ చర్ల మండల కార్యదర్శి కొండా కౌశిక్, మండల కమిటీ సభ్యులు మహమూదా, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమం ప్రారంభం

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–మండల పరిధిలోని తిప్పనపల్లి గ్రామ పంచాయతీలో అమ్మ మాట, అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని చంద్రుగొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు సిడిపిఓ నిర్మల జ్యోతి ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిడిపిఓ నిర్మల జ్యోతి ఆమె మాట్లాడుతూ ఈనెల 15వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ప్రాజెక్టు పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా 2 సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని ప్రజలకు తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో నర్సరీ తరగతులు నిర్వహించటం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. అంతకంటే ముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు సుజాత, రాణి, ఎంపీటీసీ లంక విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# అంగన్వాడీల సమస్యలపై ఎంఎల్ఎలు ముఖ్యమంత్రికి లేఖలు రాయాలి

**- ప్రభుత్వం స్పందించకపోతే పోరాటం ఉధృతం చేస్తాం**
**- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నాలో సిఐటియు**









కొత్తగూడెం టౌన్, సూర్య (మేజర్న్యూస్) - అంగన్వాడి టీచర్లు హెల్పర్లకు నష్టం కలిగించే జీవో నెంబర్ 10ని రద్దు చేయాలని, టీచర్కు రెండు లక్షలు హెల్పర్కు లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించే విధంగా కొత్త జీవో ఇవ్వాలని కోరుతూ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి, స్త్రీసంక్షేమశాఖ మంత్రి సీతక్కకి, ఐసిడిఎస్ డైరెక్టర్కి ఎమ్మెల్యేలు అందరూ లేఖలు రాయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే.బ్రహ్మాచారి డిమాండ్ చేశారు. తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేల కార్యాలయాల ముట్టడి సందర్భంగా కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మాచారి మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించకపోతే పోరాటం మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఇచ్చిన వాగ్దానాలను కూడా ప్రభుత్వం అమలు చేయని కారణంగానే పోరాటంలోకి రావాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఎన్నికల ముందు అంగన్వాడీల సమ్మెని, సమ్మె డిమాండ్లను బలపరిచిన నాయకులకు ఎమ్మెల్యేలుగా ఎన్నికైన తర్వాత ఆ డిమాండ్ల పరిష్కారానికి వారు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలందరూ త్వరలో జరగనున్న అసెంబ్లీ సమావేశాల్లో కార్మికుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాలని, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రూ.18 వేల వేతనాన్ని అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. జూలై 1 నుండి 65 సంవత్సరాలు నిండిన టీచర్లు హెల్పర్లను విధులకు హాజరు కావద్దని జారీ చేసిన సర్క్యులర్లను రద్దు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. 65 ఏళ్లు నిండిన టీచర్లు హెల్పర్లకు విఆర్ఎస్ స్కీమును అమలు చేయాలని, రిటైర్మెంట్బెనిఫిట్స్ గ్రాట్యూటిచట్టం ప్రకారం అమలుచేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే పోరాటం మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అందుబాటులో లేని కారణంగా వారితో సిఐటియు నాయకులు ఫోన్లో మాట్లాడి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీసీకి వినతి పత్రం అందజేశారు. అంగన్వాడీ డిమాండ్లను బలపరుస్తూ ముఖ్యమంత్రికి, మంత్రికి, అధికారులకు లేఖలు రాస్తానని ఎమ్మెల్యే ఫోన్లో హామీనిచ్చారు. ఈ మేరకు సీఐటీయూ నాయకత్వంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు జరిగిన ధర్నాను సిఐటియు నాయకులు విరమించారు. ధర్నా కార్యక్రమానికి సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డి.వీరన్నఅధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కే.సత్య, ఉపాధ్యక్షులు దొడ్డ రవి, జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు నాయకులు పద్మ, కళావతి, రమ్య, భాను, శైలజ, అచ్చమ్మ, పద్మ, లక్ష్మి, సుజాత, వరలక్ష్మి, రత్నకుమారి, జుబేదా, నాగమణి, శశికళ, భాగ్యమ్మ, రమా, తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలలు పని చేసాం ..పైసలైతే రాలేదు

- అధికారులు దృష్టి సారించాలి.
- ఉపాధి హామీ కూలీలు



ఆళ్ళపల్లి, సూర్య (మేజర్న్యూస్) - గత మూడు నెలల నుండి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు చేస్తున్నా చేసిన పనికి వేతనం రాలేదని ఉపాది కూలీల ఆవేదన వ్యక్తం చెస్తున్నారు. బకాయి డబ్బులు రాకపోవడంతో నిరుపేద కూలీల ఇబ్బందులకు గూరౌతున్నారు. ఈ మేరకు మండల వ్యాప్తంగా ఉన్న వివిద గ్రామాల ప్రజలు ఉపాధి పనులకు వెళ్ళారు. 3నెలలు గడుచినప్పటికీ నేటికీ వారు చేసిన పనికి వేతనం అందలేదనీ సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ఉఫాది కూలీలకు న్యాయం చెయ్యాలని కోరుతున్నారు.

# 2,18 వార్డుల్లో పర్యటించిన చైర్మన్ దమ్మలపాటి



ఇల్లందు, సూర్య (మేజర్న్యూస్) - ఇల్లందు మున్సిపాలిటీపరిధిలోని 2,18 వార్డుల్లో సోమవారం ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్రావు పర్యటించారు. ఈ సందర్భంగా 18 వ వార్డులోని పట్టణ ప్రకృతివనం పూర్తిగా పిచ్చి మొక్కలు పెరగడం అస్తవ్యస్తంగా ఉండడంతో దాని పరిశుభ్రం చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. కాలువలో మట్టి పేరుకపోయి మురికి నీళ్లు బయటికి వస్తున్న క్రమంలో జెసిబిని పెట్టి మట్టిని తీయవలసిందిగా అధికారులను ఆదేశించారు. అనంతరం రెండో వార్డులోని హిందూ స్మశాన వాటిక వెళ్లే బ్రిడ్జిని పరిశీలించారు. ఎట్టి పరిస్థితిలో బ్రిడ్జిని పూర్తి చేస్తామని, అతి త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పాబోలు స్వాతి, కటకం పద్మావతి, సానిటరీ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ జవాన్లు, వర్క్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారులు అప్రమత్తత పాటించాలి

**- పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.**

మణుగూరు, సూర్య (మేజర్న్యూస్) - వర్షాకాలంలో ప్రభలే సీజనల్ వ్యాదులపట్ల అదికారులు అప్రమత్తతతో వ్యవహరించాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సూచించారు. జనావాసలలో మురుగునీరు చేరకుండా చర్యలు చేపట్టి అవసరమైన చోట బ్లీచింగ్, ఫాగింగ్ చేసి తద్వారా దోమలు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమకాటుకి గురికాకుండా దోమతెరలు వాడటం, ఇంటి కిటికీలకు తెరలు అమర్చుకునే విధంగా ప్రజలను చైతన్యపరచాలన్నారు. డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాదులను ఆసుపత్రులలో గుర్తించి తక్షణమే వైద్యం అందించాలని సూచించారు.





# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన:

## – ఎమ్మెల్యే రాందాస్ నాయక్



వైరా.సూర్యమేజర్ న్యూస్::
వైరా ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలోసోమవాము సీఎం సహాయనిధి (రిలీఫ్ ఫండ్) లబ్ధిదారులైన 59 మందికి సీఎం సహాయ నిధి చెక్కులను శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ చేతుల మీదుగా అందించడం జరిగింది.ఎమ్మెల్యే మాట్లాడుతూ.అనారోగ్యానికి గురై వారు చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధికి అప్లై చేసుకున్న ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సీఎం సహాయనిధి ద్వారా అందించడం జరుగుతుంది ఈ యొక్క సహాయం ప్రతి ఒక్కరు వైద్యం చేయించుకోవాలని వైద్యం ద్వారా ఎవరు బాధపడొద్దని ఆర్థిక సహాయం కింద ఈ యొక్క ఫండ్ ను అందించడం జరుగుతుంది ఫండను ఉపయోగించుకొని మీ ఆరోగ్యాలను సుభిక్షంగా ఉంచుకోవాలని ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధని ఎవరు అధైర్య పడకండి ఆరోగ్యానికి కావలసిన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పిస్తుంది ఈ యొక్క సీఎం రిలీఫ్ ఫండ్ అందిన ప్రతి ఒక్కరికి ఆర్థిక తోడ్పాటు అందిస్తుందని నమ్ముతున్నాను.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుపువ్వాళ్ళ దుర్గాప్రసాద్, వైరా మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీల వెంకట్ నర్సిరెడ్డి.ఏన్కూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు స్వర్ణ నరేందర్, జూలూరుపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మంగీలాల్ నాయక్, రాష్ట్ర మాజీ మార్క్ ఫెడ్ చైర్మన్ బొర్రా రాజా శేఖర్, వైరా పురపాలక చైర్మన్ సూతకాని జైపాల్. టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు.పాలేటి నరసింహారావు. వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్. బొళ్ళ గంగారావు. బత్తుల గీత శ్రీను, కట్ల సంతోష్ , శీలం చంద్రశేఖర్ రెడ్డి , పసుపులేటి మోహన్ రావు , తదితరులు పాల్గొన్నారు.

# మద్ది చిన్న అప్పారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన

## –మాజీ పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :–
ఖమ్మం జిల్లా,పాలేరు నియోజకవర్గం లో సోమవారం వివిధ గ్రామాల్లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్రెడ్డి, ఆ గ్రామాల్లోని పలు కుటుంబాలను పరామర్శించారు. అనంతరం తిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామంలో ఇటీవల మరణించిన మద్ది చిన్న అప్పారెడ్డి, దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై,వారి చిత్రపట్టానికి పూలువేసి,నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసినరు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్ది చిన్న అప్పారెడ్డి మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని వారు అన్నారు. పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించిన అప్పారెడ్డి ప్రజలకి తలలో నాలుకగా వ్యవహరించేవారని తెలిపారు.అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని ఆయన పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాష బోయిన వీరన్న బి ఆర్ ఎస్ యూత్ మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ కొప్పుల మధుసూదన్ రెడ్డి , గ్రామశాఖ అధ్యక్షుడు న్యాయవాది రంగాపురం బాలకృష్ణ గౌడ్,మాజీ ఎంపిటిసి వేల్పుల మల్లయ్య,నాయకులు సామ వెంకట రెడ్డి,సామా శ్రీనివాస్ రెడ్డి,మందుల ఎల్లయ్య, మాజీ సర్పంచులు దేవరం దేవేందర్ రెడ్డి ఆలస్యం నాగేశ్వరరావు ఉన్నం బ్రహ్మయ్య బెల్లం వేణు పులుగుజ్జు వెంకటేశ్వర్లు వంచర్ల సత్యనారాయణ రెడ్డి గ్రామస్థులు పాల్గొన్నారు..

# మండలంలో పలు గ్రామ పంచాయతీ కార్యదర్శుల బదిలీలు



బోనకల్, సూర్య ( మేజర్ న్యూస్ ):
మండలంలోని పలు గ్రామ పంచాయతీల కార్యదర్శుల బదిలీల ప్రక్రియ కౌన్సిలింగ్ ద్వారా ఖమ్మంలో జిల్లా ఉన్నతాధికారులు సోమవారం చేపట్టారు. చిరునోముల పంచాయతీ కార్యదర్శి బంధం అర్జున్ చింతకాని మండలం నేరడ కి, రావినూతల పంచాయతీ కార్యదర్శి జొన్నలగడ్డ అశోక్ ఎర్రుపాలెం మండలం బనిగండ్లపాడుకి, చొప్పకట్లపాలెం కార్యదర్శి బోయినపల్లి శ్రీనివాసరావు చింతకాని మండలం సీతంపేటకి, రాయన్నపేట కార్యదర్శి ఏ రేణుక చింతకాని మండలం బొప్పారంకి, పెద్దబీరవల్లి కార్యదర్శి కోటేశ్వరరావు కొణిజర్ల మండలం లింగగూడెంకి, కలకోట కార్యదర్శి లక్ష్మీ ముదిగొండ మండలం కమలాపురంకి, బ్రాహ్మణపల్లి కార్యదర్శి ఆదామ్ రఘునాథపాలెం మండలం రేగుల చిలుకకి, సీతానగరం కార్యదర్శి సిహెచ్ తులసి ఎర్రుపాలెం మండలం పెగళ్ళపాడుకి, లక్ష్మీపురం కార్యదర్శి శివ మీనవోలు కి, జానకిపురం కార్యదర్శి వరుగు గోపిచంద్ ఎర్రుపాలెం మండలం గోసవీడుకి, ఆళ్లపాడు కార్యదర్శి పరశురాం తల్లాడ మండలం మంగాపురం కి బదిలీలు అయినారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :–
డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కృషితో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండల పరిధిలోని ఇనగాలి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి తో కలిసి మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులైన కోటా లక్ష్మయ్య 26 వేలు, భీమవరం దూదేకుల పుల్ల సాహెబ్ 30 వేలు, ఇనగాలి, శీలం నర్సిరెడ్డి , 60వేలు,తక్కెళ్ళపాడు లక్కిరెడ్డి చిన్న నాగిరెడ్డి 25వేలు, మామునూరు వంగూరి ప్రభాకర్ రావు 60వేలు,మొలుగుమాడు వారి చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుమోలు.కృష్ణారావు,ఇ నగాలి మాజీ సర్పంచ్ ఎర్రమల వెంకటరెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# రెబ్బవరం గురుకుల పాఠశాలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం:

## –ఎమ్మెల్యే రాందాస్ నాయక్



వైరా.సూర్యమేజర్ న్యూస్::–
వైరా మండలం రెబ్బవరం గ్రామంలోని మహాత్మ జ్యోతి రావు పూలే గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ పరిశీలించారు. పాఠశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు గురించి ఎమ్మెల్యే అడిగి తెలుసు కున్నారు ఒకటే భవనంలో రెండు గురుకుల పాఠశాలలో నిర్వహిం చటం వలన విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు 750 మంది పాఠశాల విద్యార్థులకు ఐదు టాయిలెట్స్ బాత్రూములు ఉన్నాయని వీటి వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు డార్మెటరీలు డైనింగ్ హాల్ మంచినీటి సమస్య ఇబ్బందిగా ఉందని తెలిపారు ప్రభుత్వం ద్వారా మరో భవనాన్ని కేటాయించాలని విద్యార్థుల అవస్థలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లో మరో భవనానికి మార్చి మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం గురుకుల పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# జాగ్రత్తలు తీసుకోండి : ఎంహెచ్ఓ



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):
వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల బారి నుండి ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని మండల ప్రాథమిక వైద్యాధికారి వేముల స్రవంతి తెలిపారు. సోమవారం ఆమె మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ ముఖ్య ంగా తాగునీరు కలుషితం కాకుండా చూసుకోవాలన్నారు. నీళ్లు రంగు మారితే తప్పకుండా కాచి చల్లార్చి తాగాలన్నారు. కలుషిత ఆహారం, కలుషిత నీటి ద్వారా విష జ్వరాలు, డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా తదితర ప్రాణాంతక వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. వేడి ఆహారం, వేడి నీళ్లు తీసుకోవాలన్నారు. జలుబు, జ్వరం, విరోచనాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. వర్షంలో చిన్న పిల్లలు తడవకుండా చూసుకోవాలన్నారు.జలుబు జ్వరం ఉంటే ఇంట్లోనే మాస్కు ధరించి ఐసోలేషన్ పద్ధతులు పాటించాలన్నారు. ఈ సీజన్ లో తగు జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రాణాంతక వ్యాధులు సోకే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం



ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్:–
గతంలో పనిచేసి బదిలీ పై ఖమ్మం కు వెళ్లిన జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల మామునూరు ఉపాధ్యాయులు ను సోమవారం ప్రధానోపాధ్యాయులు శ్యాంబాబు ఆధ్వర్యంలో వీడ్కోలు, ప్రమోషన్ పై వచ్చిన ఉపాధ్యాయులకు స్వాగతం సమావేశ కార్యక్రమం నిర్వహిం చారు. తొలుత విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినారు. అనంతరం బదిలీపై వెళ్లిన టీచర్లు చావా సతీష్, ఇస్లావత్. బద్రు, నరసింహారావు, రమాదేవి,సునీత అదేవిధంగా ప్రమోషన్ పొంది ప్రస్తుతం స్కూల్లో పని చేస్తున్న సాధు వెంకమ్మ, శైలజ కుమారి , పుల్లయ్య , ఫిజికల్ డైరెక్టర్ మారాబత్తుల జమలయ్య లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువల తో ఘనంగా సన్మానించారు. ఐదు సంవత్సరాలు కాలం పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించామని అన్నారు. విద్యార్థులు మంచిగా చదివి తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల చైర్మన్ డొక్కా సత్యవతి,ఉపాధ్యాయులు మ(ర్రి. భూమయ్య,రామకృష్ణంరాజు, కాంతమ్మ,సిఆర్పి లింగయ్య,విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్మ మాట - అంగన్వాడి బాట





**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:**
మండల పరిధిలోని ఏన్కూరు, గార్ల ఒడ్డు, రాజలింగాల, మూల పోచారం గ్రామ పంచాయతీలలో 'అమ్మ మాట– అంగన్వాడీ బాట' కార్యక్రమం స్థానిక ఐసీడీఎస్ సూపర్వైజర్లు రేఖ భాయ్, వెంకటమ్మ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2 సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించాలని ప్రజలకు తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలో నర్సరీ తరగతులు నిర్వహించటం జరుగుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. దీనికి ముందు గ్రామంలో పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్ధారావత్ ప్రసాద్,ఎం సుధారాణి, నాగేశ్వరరావు,ఏఎన్ఎం రమణ, ఆశా వర్కర్ అరుణ,మౌనిక భవాని, ఏన్కూరు సెక్రటరీ శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్స్ సుశీల, అరుణ, పద్మ, జానకి, ధనలక్ష్మి, ఉమారాణి, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి కూతురిని కాపాడిన కూసుమంచి బ్లూ కోర్టు పోలీసులు..




**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.....**
భార్యభర్తల మధ్య కుటుంబ కలహాల నేపథ్యంలో తండ్రి కూతురిని తీసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మండలంలో చోటు చేసుకుంది.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం%ఔ%కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామానికి చెందిన జంపాల నరేష్ (27) ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తున్నాడు. గత కొంత కాలంగా భార్య భర్తల మధ్య విభేదాలు రావడంతో శనివారం నరేష్ తన రెండేళ్ల కూతురుని తీసుకొని పాలేరు రిజర్వాయర్ వెళ్లి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. తానే డైల్ 100 కి కాల్ చేసి తన కూతురితో కలిసి ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్నట్టు తెలిపారు..వెంటనే కూసుమంచి బ్లూ కోర్టు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోగా అప్పటికే తన షర్టను చింపి రాళ్ళను తనకు తన కూతురికి కట్టి నీటిలో దూకేందుకు రెడీ అవ్వగా సమయాన్ని పోలీసులు వెళ్లడంతో వారిని అడ్డుకున్నారు. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి బంధువులకు సమాచారం ఇచ్చి కౌన్సిలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు వారిని అప్పగించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి వెళ్లి తండ్రి కూతురిని కాపాడడంలో స్థానికుల నుండి పోలీసులకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# వివిధ గ్రామాల్లో అమ్మమాట....అంగన్వాడీ బాట

### –2,సంవత్సరాల దాటిన పిల్లలను అంగన్వాడీలో చేర్పించండి

### –అంగన్వాడీ అంగన్వాడి సూపర్వైజర్ సూపర్వైజర్.పి. నాగమణి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
అమ్మమాట–అంగన్‌వాడీ బాట పేరుతో ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.రోజూవారీ నిర్వహించే కార్యక్రమాల షెడ్యూల్‌ను విడుదల చేసింది.దీనిలోభాగంగా బోధించే విద్య,అందించే సేవల గురించి టీచర్లు పిల్లల తల్లిదండ్రులకు వివరిస్తారు. సోమవారం మండల పరిధిలోని మండ్రాజు పల్లి గ్రామంలో అంగన్వాడి టీచర్.వై.సుజాత ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సూపర్వైజర్. పి.నాగమణి పాల్గొన్నారు. కొరట్లగూడెం, కోనయిగూడెం గ్రామంలో అంగన్‌వాడీ టీచర్స్ బి. నిర్మల,వడ్లమూడి నాగమణి సహాయకులు,గ్రామ సెక్రెటరీ, గ్రామ దీపిక,ఏ ఎన్ ఎమ్ లు,ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.రెండున్నరేళ్ల వయసున్న చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని సంబంధిత సిబ్బంది కోరారు.మండ్రాజ్ పల్లి గ్రామంలో జరిగిన అమ్మ మాట – అంగన్వాడి బాట కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడి సూపర్వైజర్.పి .నాగమణి మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల వయస్సు గలిగిన పిల్లల గృహాలను సందర్శించి, పిల్లలందరినీ అంగన్వాడి లో చేర్పించాలని పిల్లల తల్లులకు తెలిపారు. ప్రభుత్వం అంగన్వాడి స్కూల్లో ఏర్పాటు చేస్తున్న ఫ్రీ స్కూలు సిలబస్,ప్రి స్కూల్ యాక్టివిటీస్, డెవలప్మెంట్ గురించి తల్లిదండ్రులకు వివరించడం జరిగింది.రెండున్నరేళ్లు దాటిన పిల్లలందరినీ అంగన్‌వాడీల్లో చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం కోసమే కొత్త కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిల్లల తల్లులు, గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడొద్దు అండగా వుంటా

### – నియోజకవర్గంలో పలు కుటుంబాలను పరామర్శించిన

### – మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి





**ఖమ్మం రూరల్, సూర్య మేజర్ న్యూస్**
పాలేరు నియోజకవర్గ వుండి ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడు కుంటనాని అధైర్య పడొద్దు అని పలు కుటుంబాలను పరామర్శించి పాలేరు మాజీ శాసన సభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గాల్లో పర్యటిస్తూ ఖమ్మం రూరల్ మండలంలో పలు గ్రామాల్లో గోళ్లపాడు, పోలిశెట్టిగూడెం, సత్యనారాయణపురం, గొల్లగూడెం, గుండలతండా, పిఎసిఎస్ సొసైటీ చైర్మన్ జర్పుల లక్ష్మణ్ నాయక్ పరామర్శించి వాళ్ళ తల్లి సోని చిత్రపటానికి నివాళులర్పించారు. ఇటీవల పొల్లేపల్లి లోని విద్యుత్ ఘాతానికి గురై కొండం వీరబాబు మృతి చెందగా వారి స్వగృహానికి వెళ్ళి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి సత్యనారాయణపురంలో ఇటీవల మరణించిన మిట్ట సుదర్శన్ రెడ్డి మామిళ్ళ రాంరెడ్డి కొనకల్ల చిన్నారావు వారి కుటుంబాలను పరామర్శించి నివాళుఅర్పించారు కార్యక్రమంలో బిఆర్ఎస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు జడ్పిటిసి వరప్రసాద్ గూడ సంజీవరెడ్డి పేరం వెంకటేశ్వర్లు చీకటి దరగయ్య అక్కినపల్లి వెంకన్న మారెమ్మగుడి చైర్మన్ వెంకటేశ్వరరావు పిఎసిఎస్ డైరెక్టర్ గుండు శ్రీను మైబెలి అల్లం మాధవరెడ్డి కళ్ళెం వెంకటరెడ్డి అమరబోయిన లావణ్య ముత్యం కృష్ణారావు బాలునాయక్ మేకల ఉదయ్ తదితరులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ సభ ద్వారా పండితాపురం సంత కేటాయింపు!

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



రాష్ట్రంలోనే అతిపెద్ద పశువుల సంతగా పేరుగాంచిన పండితాపురం శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంత వేలం పాటలో కనీస మద్దతు ధర రాకపోవడంతో సంత వేలం పాటను అధికారులు పలుమార్లు వాయిదా వేశారు. మండలంలోని కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న శ్రీ కృష్ణ ప్రసాద్ పశువుల సంత .వేలంపాట లో కనీస మద్దతు ధర రాలేదని వాయిదా వేశారు ఈ వేలం పాటలో ముగ్గురు గిరిజనులు పాల్గొన్నారు. వేలంపాట . కనీస ప్రభుత్వ మద్దతు ధర ఒక కోటి 84 లక్షల 70,646 రూపాయలు రాలేదని అధికారులు సంత వేలం పాటను వాయిదా వేశారు. వేలంలో భూక్య వీరన్న ఒక కోటి 46 లక్షల పదివేలకు పాడగా ఎవరు ముందుకు రాకపోవడంతో గ్రామ సభ ద్వారా ఎక్కువగా పాడిన బుక్య వీరన్న కు సంత అప్పగించాలని గ్రామ ప్రజలు ఏకగ్రీవ తీర్మానం చేయడంతో వీరన్న సంత నిర్వహించుటకు అధికారులు అనుమతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి ఎంపీడీవో జి రవీందర్. ఏన్కూరు ఎంపీ ఓ జి వి ఎస్ నారా యణ. ఖమ్మం రూరల్ ఎం పి ఓ రాజారావు. కొమ్మనేపల్లి పంచాయతీ సెక్రెటరీ జి నెహ్రు కామేపల్లి సెక్రటరీ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలలపై సమీక్ష...



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**
అమ్మఆదర్శపాఠశాల పనుల పురోగతి పై సమీక్ష సమావేశాన్ని స్థానిక జిల్లాపరిష్యత్ పాఠశాలలో ఎం ఈఓ మోదుగ.శ్యాంసన్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు.ఎంపీడీఓ రోజారాణి పాల్గొని మాట్లాడుతూ..ఆదర్శపాఠశాల పనులు ఏ స్థాయికి వచ్చాయి, కమిటీలో తీర్మానించిన పనులు ఎంత వరకు పూర్తి అయ్యాయని ప్రధానో పాధ్యాయులు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లు పర్యవేక్షణ చేయాలని,ఇంకా మిగిలి పోయిన పనులు ఎన్నిరోజుల్లో పూర్తి చేయగలరని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

పూర్తికానీ పనులు వెంటనే ప్రారంభించి ఈ నెలాఖరు కళ్ళ పూర్తిచేయాలని,పని పూర్తి వాటికి ఎం బి రికార్డ్ చేసి బిల్లులు చెల్లించే విధంగా కృషి చేయాలని ఏ ఈ సురేష్ కి ఆదేశించారు.అనంతరం అకడమిక్ అంశాలు,జి ల్లాకలెక్టర్ ఆదేశాలనుసారము ప్రతి నెల ఐదు పారమెట్లను పూర్తి చేయాలని,100 శాతం విద్యార్థుల హాజరు అయ్యేవిధంగా బేసిక్ లైన్ పరీక్షలు ఏ బి సి గా గ్రూపులుగా విభజన చేసి ప్రణాళిక ప్రకారం తయారు చేసిన సామగ్రి తో బోధించాలని ఎం ఈ ఓ అన్నారు. సమావేశంలో నోడల్ అధికారి అబ్రహం, ప్రధానోపాధ్యాయులు,చైర్మన్ లు పాల్గొన్నారు.